# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనం శ్రేయస్సే మా ధ్యేయం



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 112 అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజీలు : 8, వెల రూ. 5, బుధవారం - 31 - జూలై - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad




## ఆ ఆరుగురు దేశాన్ని 'చక్రవ్యూహం'లో బంధిస్తున్నారు

ఢిల్లీ: పార్లమెంట్‌లో బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఈ చర్చలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కురుక్షేత్ర యుద్ధంలో అభిమన్యుడు ఎలా ఇరుక్కుపోయాడో.. 21వ శతాబ్దంలో హిందుస్థాన్ మొత్తం చక్రవ్యూహంలో చిక్కుకుందని రాహుల్ అన్నారు. 2లో



## విషాదకర కోచింగ్ సెంటర్ ఘటన మృతుల్లో తెలంగాణవాసి

న్యూఢిల్లీ :ఢిల్లీలోని ఓ కోచింగ్ సెంటర్‌లో వరద సృష్టించిన బీభత్సం దేశంలో సంచలనంగా మారింది. రాజేంద్ర నగర్‌లోని రావు ఐఏఎస్‌స్టడీ సర్కిల్‌లోకి శనివారం రాత్రి వరద నీరు పోటెత్తిన ఘటనలో ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా వీరి వివరాలు బయటకు వచ్చాయి. ఈ ముగ్గురిలో ఒకరు తెలంగాణవాసి అని తెలుస్తోంది.ఢిల్లీలో శనివారం విపరీతమైన వర్షం కురిసింది. రోడ్లు జలమయం అయ్యాయి.

## ఒక రోడ్డును వారసత్వ సంపదగా గుర్తించిన యునెస్కో

అదెక్కడుంది? ప్రత్యేకత ఏంటి?

రోడ్డు చూడ్డానికి ఎలా ఉంటుంది?



రోమ్ ఇంటర్‌నెట్ డెస్క్: యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా రోమ్ నగరంలోని ఒక రోడ్డును గుర్తించింది. ఇది రోమ్ నగరంలో ప్రత్యేక పర్యాటక ఆకర్షణ అని చెప్పవచ్చు. 2

# వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయండి..

- పతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతా అనడం జగన్ అజ్ఞానానికి నిదర్శనం
- అంతకుమించిన పిరికితనం, చేతకానితనం, అహంకారం ఎక్కడా కనపడదు, వినపడదు
- ఎమ్మెల్యేగా గెలిచింది చట్టసభల్లో ప్రజల గొంతుక అవ్వడానికా, లేక మీడియా ముందు సొంత డబ్బా కొట్టుకోవడానికా?
- ఐదేళ్ల పాలన అంతా అవినీతి, దోపిడి అని రాష్ట్రాన్ని మీరు అప్పుల కుప్ప చేసి పెట్టారు
- ఏపీపీ సిసిచీఫ్ షర్మిల డిమాండ్



వివరాలు 2లో..

అమరావతి : పతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతా అనడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని వైఎస్ షర్మిల అన్నారు.అసెంబ్లీకి వెళ్లని జగన్, ఆయన ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలంటూ ఏపీపీ సిసిచీఫ్ షర్మిల్ డిమాండ్ చేస్తూ ట్విట్టర్ వేదికగా ట్వీట్ చేసింది. ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనా పై సీఎం చంద్రబాబు శ్వేతపత్రాలు విడుదల చేస్తూ విమర్శలు కురిపిస్తున్నారు. అయితే జగన్ మాత్రం అసెంబ్లీకి వెళ్లకుండా తన క్యాంపు ఆఫీస్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి అధికార పార్టీ పై ఆరోపణలు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నాడని..ప్రభుత్వం ఏర్పాటు నెలలు కావొస్తున్నా ఇంకా పూర్తి బడ్జెట్ ప్రవేశ పెట్టలేదని..

## జగన్ ఇచ్చిన సంకేతంతో టీడీపీకి షాక్ తప్పదా.?



విజయవాడ : ఎవరికైనా ఓ దెబ్బ పడితే కానీ అసలు విషయం అర్థం కాదు అనే సామెత ఊరికే రాలేదు. జగన్ విషయంలో కూడా అదే జరిగింది. రాజకీయాల్లో ఎప్పుడైనా సరే ఒకే విధంగా ఉండదు.ఎప్పుడు నేనే టైగర్ అంటే సరిపోదు. టైగర్ ని ప్రజలు పిల్లిని కూడా చేసేస్తారు. అలా జగన్ టైగర్ ల ఫీల్ అయిపోయి గెలుస్తాను అనే ఫీలింగ్ పీక్స్ లోకి వెళ్లిపోయి చివరికి ఓడిపోయారు. ఓడితే కానీ ఆయనకు అసలు విషయం కనబడలేదు. నిజం చెప్పాలంటే జగన్ కు ఈ ఓటమి ఒక పెద్ద గుణపాఠం అని చెప్పుకోవచ్చు. గుణపాఠం నుంచి ఆయన పెద్ద పాఠం నేర్చుకోగలుగుతారు. ఇప్పటి నుంచి చంద్రబాబును ఎలా దెబ్బ కొట్టాలో అవగాహన చేసుకోగలుగుతారు.ఆ విధంగానే జగన్ సాంకేతాలు కూడా ఇస్తున్నారు. తాజాగా ఢిల్లీకి వెళ్లిన జగన్ కి 8 పార్టీల మద్దతు దొరికింది. సమాజ్ వాది, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ,ఏఐడీఎంకే వంటి పార్టీలు మద్దతు తెలిపాయి. కానీ ఆయనకు కాంగ్రెస్ మద్దతు తెలుపలేదు. దీన్నిబట్టి చూస్తే తెలుగుదేశం కాంగ్రెస్ ఒక్కటే అని, ఇక తెలుగుదేశం బిజెపి కూటమిలో ఉంటుంది మరియు కాంగ్రెస్ తో కలిసి పోతుందని జగన్ చెప్పకనే చెప్పేసారు. కట్ చేస్తే..కలిసొచ్చే వాళ్లతో కలిసి పోరాటం అని జగన్ ఒక సాంకేతాన్ని ఇస్తారు. ఇందులో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ఈ పార్టీలన్నీ నాతో వస్తే కలిసి పోరాటం చేద్దాం అనే సంకేతం అందించారు. మిగతా..2లో

## మహనీయుల పేర్లు పెట్టడం హర్షణీయం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



2

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడు తూ భావితరాలకు స్ఫూర్తిని అందించే సమాజ సేవకులు, శాస్త్రవేత్తలు,

## కెసీఆర్‌కి,జగన్‌కి ఎక్కడ చెడింది?



విజయవాడ : చిరకాల మిత్రులు కెసీఆర్,వైఎస్ జగన్ మధ్య ఎందుకు గ్యాప్ వచ్చింది? ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇదే చర్చ నడుస్తోంది.అధికారంలో ఉండగా ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకున్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన నడిచింది. అయితే ఎక్కడ చెడిందో ఏమో కానీ ఈ ఇద్దరు మిత్రులు ఇప్పుడు దూరంగా ఉంటున్నారు. జగన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో ధర్నా జరిగితే బీఆర్ఎస్ నుండి ఒక్క ఎంపీ కూడా పాల్గొనలేదు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు ఢిల్లీలోనే ఉన్నారు.అయినా నిరసన కార్యక్రమంవైపు రాలేదు. కనీసం కేసీఆర్ లేదా కేటీఆర్‌లు కూడా ఎక్కడా జగన్ ప్రస్తావన తీసుకురావడం లేదు. జగన్‌కి మద్ధతిస్తున్నట్లు కనీసం సోషల్ మీడియా వేదికగా కూడా స్పందించలేదు. కేసీఆర్-జగన్ మధ్య స్నేహం ఎలాంటిదో అందరికీ తెలిసిందే. కేసీఆర్ ఓడిపోయాక ప్రమాదం జరిగితే స్వయంగా జగన్ వెళ్ళి పరామర్శించి వచ్చారు. మిగతా..2లో


## పీఎం ఆవాస్ యోజన-పట్టణ పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు

కేంద్రం వాటా 2.5 లక్షలు.. రాష్ట్ర ప్రభుత్వాల వాటా రూ.1.5 లక్షలు

అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటా ఇవ్వాల్సిందేనన్న కేంద్రం

మార్గదర్శకాలను సవరించిన కేంద్రం

త్వరలోనే కేబినెట్ ఆమోదం తెలిపే సూచనలు



అమరావతి: ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) 2.0 పథకం కింద కొత్తగా ఎంపికైన లబ్దిదారులు ఇకపై ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల మొత్తాన్ని పొందనున్నారు. కేంద్రం రూ.2.50 లక్షలు అందించనుండగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా కచ్చితంగా మరో రూ.1.50 లక్షలు ఇవ్వాలని మోదీ సర్కారు స్పష్టం చేసింది. ఈ మేరకు 2024-25 కాలంలో అమలు కానున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన మిగతా..2లో

## వాలంటీర్లకు జీతాలు చెల్లించాలంటూ బిల్లులు

చర్చనీయాంశంగా సర్కారు నిర్ణయం



అమరావతి : ఏపీలో వాలంటీర్లు ఉంటారా.. ఊడుతారా అనే చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. వాలంటీర్ల సేవల కొనసాగింపుపైన ఇంకా స్పష్టత రాలేదు. ఎన్నికల సమయంలో కొందరు వాలంటీర్లు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అప్పుడు చంద్రబాబు ఇచ్చిన ప్రకటనతో కొంతమంది ఇంకా సర్వీసులో కొనసాగుతున్నారు. మిగతా..2లో

## ఏపీ అంటే కేంద్రానికి ఎందుకింత నిర్లక్ష్యం?

ఏపీలో ఇటీవల భారీ వర్షాలు

ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో వరద పరిస్థితులు

మీ నీతి ఆయోగ్ సమావేశం ఇంకా ముగియలేదా సీఎం గారూ అంటూ షర్మిల విమర్శలు





అమరావతి: గత మూడు వారాలుగా ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఏజెన్సీ ప్రాంతాలు, కోస్తా ప్రాంతాల్లో వర్షాలు, వరదలు సంభవించి రైతులు ఆర్తనాదాలు పెడుతుంటే మిగతా..2లో

# భోజనం పెట్టిన ఇంటికి నిప్పు పెట్టే రకం

- పదవుల కోసం చంద్రబాబు, రాజశేఖరరెడ్డిలకు ఊడిగం చేసింది మీరు!
- తెలంగాణ సాధించినట్లు కేసీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారు... ఆ రికార్డ్స్ తీయండి
- తెలంగాణ అసెంబ్లీలో చంద్రబాబు పేరును ప్రస్తావించిన రేవంత్ రెడ్డి
- గురువులకు పంగనామం పెట్టే లక్షణం బీఆర్ఎస్ నాయకులది
- జైలుకు పంపించినా భయపడకుండా నిలబడి కొట్లాడాను
- బీఆర్ఎస్ నేతలు అబద్దాలు మానకపోతే నిజాలు చెప్పడం ఆపేది లేదు
- ఆత్మబలిదానాల శవాల మీద అధికారంలోకి వచ్చారని మండిపాటు
- చంద్రబాబు హయాంలోనే 24 గంటల విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడి



హైదరాబాద్: మంత్రి పదవులు ఇస్తే చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డిలకు ఊడిగం చేసింది మీరే కదా? అని బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కానీ తాను మాత్రం టీడీపీలో ఉండి కూడా తెలంగాణకు జరిగిన అన్యాయంపై మాట్లాడానని చెప్పారు. గత ప్రభుత్వం తనను జైలుకు పంపినా భయపడలేదని... నిలబడి కొట్లాడానన్నారు. వాళ్లు అబద్దాలు మానకపోతే తాను నిజాలు చెప్పడం ఆపేది లేదన్నారు. అసెంబ్లీలో విద్యుత్ అంశంపై వాడివేడిగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... విద్యుత్ అంశంలో కమిషన్‌ను రద్దుచేయాలని బీఆర్ఎస్ సుప్రీంకోర్టుకు వెళ్లిందని, కానీ విచారణను ఎదుర్కోవాల్సిందేనని న్యాయస్థానం చెప్పిందన్నారు. కమిషన్‌ను రద్దు చేయడం కుదరదని తేల్చి చెప్పిందన్నారు. చైర్మన్ ప్రెస్ మీట్ నిర్వహించారనే అభ్యంతరంపై కోర్టు తమను అడిగిందన్నారు. చైర్మన్‌ను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందా? అని మిగతా..2లో





## ఏపీకి కేంద్రం శుభవార్త.. రూ.1750 కోట్లు విడుదల..

- జిల్లాకు రూ.300 కోట్ల చొప్పున 7 జిల్లాలకు కేంద్రం సాయం
- వికసిత భారత్ ప్రయాణంలో భాగస్వామి కావడానికి ఏపీ ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తుంది

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్రం శుభవార్త చెప్పింది. ఏపీలో వెనుకబడిన జిల్లాలకు గ్రాంట్ విడుదల చేసింది. రూ.2,100 కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ ప్రతిపాదించగా.. జిల్లాకు రూ.300 కోట్ల చొప్పున 7 జిల్లాలకు కేంద్రం సాయం అందించింది. 7 జిల్లాలకు రూ.1750 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. కాగా నీతి ఆయోగ్ పాలకమండలి మిగతా..2లో

## విషాదకర కోచింగ్ సెంటర్
# ఘటన మృతుల్లో తెలంగాణవాసి

మొదటి పేజి తరువాయి

కాగా రాజేంద్ర నగర్‌లోని కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద నీరు చేరింది. ఈ ఘటనలో ముగ్గురు మరణించారు. మృతులను ఉత్తరప్రదేశ్‌లోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన శ్రేయా యాదవ్, తెలంగాణకు చెందిన తానియా సోనీ, కేరళలోని ఎర్నాకుళానికి చెందిన నివిన్ డాల్విన్‌గా గుర్తించారు.ప్రస్తుతం మృతదేహాలను ఆర్ఎంఎల్ మార్చ్యురీకి తరలించినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు.ఢిల్లీలో రాజేంద్రనగర్‌లోని ఓ సివిల్స్ కోచింగ్ సెంటర్‌లో వరదల కారణంగా సికింద్రాబాద్‌కు చెందిన తానియా సోని అనే 25 ఏళ్ల యువతి మృతిచెందిన ఘటనపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ జి.కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.తానియా సోని తండ్రి శ్రీ విజయ్ కుమార్‌ను కిషన్ రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భౌతికకాయం వీలైనంత త్వరగా కుటుంబసభ్యులకు అప్పగించేందుకు సంపూర్ణంగా సహకరిస్తామని తెలియజేశారు.ఢిల్లీ పోలీసులు, ఇతర అధికారులతో మాట్లాడి.. పెండింగ్‌లో ఉన్న అన్ని ఫార్మాలిటీస్‌ని త్వరగా పూర్తిచేయడంలో చొరవ తీసుకోవాలని ఢిల్లీలోని తన కార్యాలయాన్ని కిషన్ రెడ్డి ఆదేశించారు.శనివారం రాత్రి 7 గంటల సమయంలో రావు ఐఏఎస్ స్టడీ సెంటర్, కరోల్ బాగ్ ప్రాంతంలో నీరు నిలిచిపోయినట్లు ఢిల్లీ అగ్నిమాపక శాఖకు ఫోన్ వచ్చిందని, వరద వల్ల బేస్?మెంట్‌లో ఇద్దరు ముగ్గురు విద్యార్థులు చిక్కుకున్నట్లు సమాచారం అందిందని పోలీసులు తెలిపారు. అక్కడకు చేరుకోగానే బేస్‌మెంట్ నిండా నీళ్లు కనిపించాయి. బేస్‌మెంట్‌లోకి వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో నీటిని బయటకు పంపే ప్రయత్నాలకు తొలుత ఆటంకం కలిగిందని, అయితే రోడ్డు నీరు తగ్గుముఖం పట్టడంతో నీటి మట్టాన్ని 12 అడుగుల నుంచి 8 అడుగులకు తగ్గించి విద్యార్థుల మృతదేహాలను వెలికితీశామని అధికారులు చెప్పారు.కోచింగ్ సెంటర్?లో సుమారు 30 మంది విద్యార్థులు ఉండగా, వారిలో 12 నుంచి 14 మందిని రక్షించి ఆసుపత్రికి తరలించినట్టు, మరికొందరు ప్రమాదం నుంచి తప్పించుకోగలిగినట్టు అధికారులు వెల్లడించారు.రెస్క్యూ ఆపరేషన్ పూర్తయిందని, బేస్‌మెంట్‌లోకి నీరు ఎలా ప్రవేశించిందో, అక్కడ ఎందుకు క్లాస్ నిర్వహిస్తున్నారో తెలుసుకునేందుకు విచారణ జరుపుతామని పోలీసులు తెలిపారు.మరోవైపు కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విద్యార్థుల మృతిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.బిల్డింగ్ బైలాస్‌ని ఉల్లంఘించి బేస్‌మెంట్‌లో వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఢిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్ ఎంసీడీ కమిషనర్‌ని ఆదేశించారు. ఈ దుర్ఘటనకు ఎంసీడీకి చెందిన అధికారులెవరైనా బాధ్యులుగా ఉన్నారా? అనే విషయంపై తక్షణమే విచారణ జరుపుతామని ఆమె తెలిపారు. ఏ అధికారి అయినా దోషులుగా తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.మరోవైపు కోచింగ్ సెంటర్‌లో విద్యార్థుల మృతిపట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. వందలాది మంది ఘటనాస్థలానికి వెళ్లి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

## ఒక రోడ్డును వారసత్వ సంపదగా
# గుర్తించిన యునెస్కో

మొదటి పేజి తరువాయి

దీన్ని ఆపియన్ వే అంటారు. ఇది పురాతన రోమన్లు నిర్మించిన మొట్ట మొదటి రహదారి మార్గమట. అందుకే దీనికి ప్రత్యేక గుర్తింపు ఉంది.రెజీనా వియరమ్ లేదా క్వీన్ ఆఫ్ రోడ్స్ గా పిలువబడే ఈ మార్గం.. పురాతన రోమన్ రాజధానిని, ఆగ్నేయ పట్టణమైన బ్రిండిసితో అనుసంధానిస్తుంది. ఐక్యరాజ్యసమితి సాంస్కృతిక సంస్థ యునెస్కో గుర్తింపు పొందిన 60వ ఇటాలియన్ సైట్ ఇది. శనివారం సామాజిక వేదిక ఎక్స్ లో తన నిర్ణయాన్ని యునెస్కో ప్రకటించింది.ఆపియన్ క్లాడియస్ కేకస్ అనే వ్యక్తి పేరు మీదుగా దీనికి పేరు పెట్టారు. క్రీస్తుపూర్వం 312 లో దక్షిణ మిలిటరీ రోడ్డుగా మొదటి విభాగాన్ని ప్రారంభించి పూర్తి చేసిన రోమన్ సెన్సార్ ఆయనే.ఆపియన్ రోడ్డును వారసత్వ సంపదగా గుర్తించినందుకు ఇటలీ కల్చరల్ మినిస్టర్ గెన్నారో సాంగిలియానో స్పందించారు. మధ్యధరా, తూర్పు దేశాలతో వాణిజ్య, సామాజిక, సాంస్కృతిక మార్పిడికి శతాబ్దాలుగా అవసరమైన అసాధారణ ఇంజనీరింగ్ పనితనానికి ఇచ్చిన విలువను ఈ నిర్ణయం గుర్తించిందని అన్నారు.ముందుగా కేవలం మట్టిని చదునుగా చేసి రోడ్డులా మార్చారు. తర్వాత దానిమీద చిన్న రాళ్లు, సిమెంటు, ఇసుక మిశ్రమం పోసి చదునుగా మార్చారు. కాస్త పెద్ద సైజు రాళ్లు దాని మీద పోసి వాటిమీద ఇంటర్ లాకింగ్ అయ్యేలా స్టోన్స్ పేర్చారు. అంటే ఒకరాయి మరో రాయితో కలిసి పోతుంది. కానీ మామూలుగా చూస్తే అంతా ఒకే రాయితో చేసినట్లు ఉంటుందట. అంత పర్ఫెక్ట్ గా ఆ రాళ్లను ఇంటర్ లాకింగ్ చేశారు. రెండు పక్కలా రోడ్డును కాపాడుతూ రిటెనియింగ్ వాల్స్ కూడా ఉంటాయి. ఆ కాలంలో కట్టిన రోడ్డు ఇలా ఉందంటే గొప్ప విషయమే కదా.

# మహనీయుల పేర్లు పెట్టడం హర్షణీయం

మొదటి పేజి తరువాయి

విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయమని అన్నారు.ఏపీ విద్యాశాఖలో పథకాలను డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు, మానవ వనరుల శాఖ మంత్రి లోకేశ్‌కు అభినందనలు తెలిపారు. ఈ మేరకు పవన్ ఒక ప్రకటనను విడుదల చేశారు. గత ప్రభుత్వ పాలనలో అన్ని పథకాలకు ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకొన్నారని గుర్తు చేశారు. ఆ దుస్సంప్రదాయానికి మంగళంపాడి.. విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించే వారి పేర్లతో పథకాలు అమలు మంచి పరిణామమని కొనియాడారు. పాఠశాల విద్యార్థులకు ఇచ్చే విద్యా కానుక ద్వారా యూనిఫాం, పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్స్ లాంటివి ఇస్తున్నారు. ఈ పథకాన్ని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరుతో అమలు చేయడం సముచితమని పవన్ కల్యాణ్ అన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, ఆంధ్రా విశ్వవిద్యాలయానికి ఉప కులపతిగా, భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం రేపటి పౌరులకు మార్గ నిర్దేశనం చేస్తుందన్నారు.మధ్యాహ్న భోజన పథకానికి సైతం గత ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకున్నారని మండిపడ్డారు. ఇందుకు భిన్నంగా'అపర అన్నపూర్ణ' డొక్కా సీతమ్మ పేరును ఈ పథకానికి పెట్టడాన్ని ప్రతి ఒక్కరం స్వాగతించాలన్నారు. ఏ వేళలో అయినా కడుపు నిండా అన్నంపెట్టి ఆకలి తీర్చిన దానశీలి డొక్కా సీతమ్మ దయాగుణం, సేవాభావం విద్యార్థులకు తెలియచేయడం ద్వారా ఆ సద్గుణాలు అలవడుతాయని అభిప్రాయపడ్డారు.మన దేశపు మిస్సైల్ మ్యాన్ డా.అబ్దుల్ కలాం పేరుతో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం ద్వారా యువతలో నూతనోత్తేజాన్ని కలిగిస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు. పేద కుటుంబంలో పుట్టిన కలాం ఎన్నో ఆటుపోట్ల నడుమ విద్యాభ్యాసం సాగించి శాస్త్రవేత్తగా ఎన్నో విజయాలు అందుకొన్నారని తెలిపారు. తదనంతరం రాష్ట్రపతిగా ఆదర్శవంతంగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. కలాం జీవన ప్రస్థానం నవతరంలో స్ఫూర్తిని కలిగిస్తుందని చెప్పారు. మహనీయుల పేర్లతో పథకాలు అమలు చేయడం ద్వారా వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకొంటారని అన్నారు. ఆ మహనీయుల దివ్యాశీస్సులు, సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.

# ఆ ఆరుగురు దేశాన్ని 'చక్రవ్యూహం'లో బంధిస్తున్నారు

మొదటి పేజి తరువాయి

బడ్జెట్‌లోని పలు లోటుపాట్లను రాహుల్ ఎత్తిచూపారు. రాహుల్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు.. అభిమన్యుడిని ఆరు మంది ట్రాప్ చేసి చంపారని.. అదే విధంగా ఇప్పుడు కూడా ఆరుగురు దేశాన్ని చక్రవ్యూహంలో బంధిస్తున్నారని రాహుల్ అన్నారు. ప్రధాని మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, ముఖేష్ అంబానీ, అదానీల నియంత్రణలో ఉన్నామని రాహుల్ అన్నారు. దేశాన్ని నడపడానికి ఈ ఆరుగురు మాత్రమే పనిచేస్తున్నారని అన్నారు. చక్రవ్యూహానికి మరో పేరు పద్మం.. దీని అర్థం కమలం. 21వ శతాబ్దంలో కొత్త చక్రవ్యూహం కూడా కమలం ఆకారంలో ఉంటుంది. ప్రధాని మోదీ ఛాతీపై దాని చిహ్నాన్ని పెట్టుకుని తిరుగుతారన్నారు. మోదీ ప్రభుత్వం కరోనా కాలంలో చిన్న వ్యాపారాలను నాశనం చేసిందని రాహుల్ గాంధీ అన్నారు. దీని వల్ల దేశ వెన్నెముక విరిగిపోయింది. బడ్జెట్‌లో యువతకు చేసిందేమీ లేదన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ కేవలం ఇద్దరి చేతుల్లోనే ఉందని రాహుల్ అన్నారు. అదానీ, అంబానీల పేరు చెప్పి మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దీనిపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అడ్డుకోవడంతో.. రాహుల్ గాంధీ నేను ఆ పేర్లను తీసుకోను.. కానీ %ూ1,ూ%2 అని పిలుస్తాను అని అన్నారు. ఈ ప్రభుత్వం రైతులను కూడా చక్రవ్యూహంలో ఇరికించిందని రాహుల్ అన్నారు. నన్ను కలవడానికి రైతుల ప్రతినిధి బృందం వచ్చిందని.. అయితే నన్ను కలవడానికి అనుమతించడం లేదని ఆయన అన్నారు. దేశంలోని రైతులు ఎంఎస్‌పికి చట్టబద్ధమైన హామీని మాత్రమే డిమాండ్ చేస్తున్నారని.. అయితే బడ్జెట్‌లో ఏమీ చేయలేదని రాహుల్ అన్నారు. దీంతో పాటు పేపర్ లీక్ అంశాన్ని కూడా రాహుల్ లేవనెత్తారు. బడ్జెట్‌లో నీట్ పేపర్ లీక్‌పై ఆర్థిక మంత్రి ఏదో చెబుతారని యువత ఊహించిందని.. అయితే ఆమె ఏమీ మాట్లాడలేదన్నారు.

## ఏపీకి కేంద్రం శుభవార్త..
# రూ.1750 కోట్లు విడుదల..

మొదటి పేజి తరువాయి

నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీ తరపున పలు ప్రతిపాదనలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య విధానంతో దేశం ఎలా లబ్ధి పొందుతుందని పేర్కొన్నారు. ఈ విధానంతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని వివరించారు. దేశంలో తొలి పది శాతం మంది సంపన్నులు నిరు పేదలుగా ఉన్న 20 శాతం మందిని దత్తత తీసుకొని వారి అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. వికసిత భారత్ ప్రయాణంలో భాగస్వామి కావడానికి ఏపీ ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తుందని అన్నారు. నదుల అనుసంధానం, గ్రామీణ ప్రాంతాల నుంచి అన్ని చోట్లకు రహదారులు ఉండాలన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచాలన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి వీలుగా నదుల అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లకు రహదారుల్ని అనుసంధానం చేస్తే రవాణా చాలు సులభతరం అవుతుందన్నారు. తయారీ రంగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలకు చేరే సామర్థ్యం భారత్‌కు ఉందని చెప్పారు. హరిత ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్‌కూ ప్రాధాన్యం ఇస్తే.. పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గుతుందన్నారు.

# వాలంటీర్లకు జీతాలు చెల్లించాలంటూ బిల్లులు

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందన్న ఆశ కూడా వారిలో ఉంది.అయితే ఇప్పటివరకు వాలంటీర్ల విధులు ఏంటనేది ప్రభుత్వం నిర్ణయించలేదు.సచివాలయాలకు వచ్చి ప్రతిరోజు హాజరు వేసుకోవాలన్న నిబంధన కూడా వారికి పెట్టలేదు. కానీ వారికి జీతాలు చెల్లించేందుకు అధికారులు బిల్లులు పెట్టడం సంచలనంగా మారింది. పని చేయకుండానే వాలంటీర్లు ఒక నెల జీతం తీసుకున్నారు. మరో నెలకు కూడా వారికి జీతం ఇవ్వాలంటూ బిల్లులు పెట్టడంతో పనిచేయకుండానే జీతాలు ఇస్తున్నారని కూటమిలోని నేతలు ఆరోపిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్ల సేవలను కొనసాగిస్తోంది. వారికి ఇచ్చే వేతనం రూ 10 వేలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అయితే, వాలంటీర్ల కొనసాగింపు విధి విధానాలు ఇప్పటి వరకు ప్రభుత్వం ఖరారు చేయలేదు. తాజాగా వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం చర్చనీయాంశంగా మారుతోంది.గ్రామ, వార్డు సచివాలయాల్లో రెండున్నర లక్షల మంది వలంటీర్లు ఉండగా, ఎన్నికల సమయంలో వారిలో సగం మంది రాజీనామా చేశారు. దాదాపు లక్ష మందికిపైగా వాలంటీర్లు విధుల్లో కొనసాగుతున్నారు. వారికి ఇప్పటివరకు ఎలాంటి డ్యూటీ అప్పగించలేదు. ఒక్కొక్కరికీ రూ.5 వేల చొప్పున నెలకు సుమారుగా రూ.50 కోట్ల దాకా జీతాలుగా చెల్లిస్తున్నారు. వారు చేసే పింఛన్ పంపిణీని ఇప్పుడు సచివాలయ ఉద్యోగులే సమర్థవంతంగా ఇంటి వద్దకే అందిస్తున్నారు. ఈ కార్యక్రమం కోసం వలంటీర్లు అవసరం లేదంటూనే జీతాలు ఇవ్వడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.పనిచేయకుండానే వాలంటీర్లకు జీతాలు ఇస్తున్నందున వారిని ఏదో ఒక పనికి వాడుకోవాలనే డిమాండ్ ఉంది. అటు వాలంటీర్లు కూడా ప్రభుత్వం నుంచి ఇదే ఆశిస్తున్నారు. వాలంటీర్లు లేకపోతే పెన్షన్ల పంపిణీ సాధ్యం కాదని ఎన్నికల ప్రచారంలో వాదనలు వినిపించాయి. రాజీనామా చేయని వాలంటీర్లు అప్పట్లో పింఛన్ పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ అధికారులు అంగీకరించలేదు. కొన్ని రాజకీయ పార్టీలు కోర్టుకు వెళ్లిన నేపథ్యంలో వాలంటీర్ల సేవలకు అప్పుడు ఆటంకం ఏర్పడింది. లబ్దిదారుల అకౌంట్లలోకి పెన్షన్ నగదును బదిలీ చేశారు అధికారులు.కూటమి ప్రభుత్వం వచ్చాక జులై నెలలో సచివాలయ ఉద్యోగులతోనే పకడ్బందీగా పింఛన్ల పంపిణీ చేపట్టవచ్చని చంద్రబాబు సర్కార్ నిరూపించింది. రెండో నెల పెన్షన్లను ఆగస్టు1న ఇదే విధంగా మరోసారి పంపిణీ చేసేందుకు చర్యలు ప్రారంభించింది. ఓవైపు వాలంటీర్లకు జీతాలు ఇస్తూనే పెన్షన్‌ల పంపిణీకి సచివాలయం ఉద్యోగులను వినియోగించడం ఏంటని అధికారులు ప్రశ్నిస్తున్నారు. అసలు వాలంటీర్ల విధుల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం ఆలోచన ఏంటనేది అంతుబట్టకుండా ఉంది.

# జగన్ ఇచ్చిన సంకేతంతో టీడీపీకి షాక్ తప్పదా.?

మొదటి పేజి తరువాయి

దీన్ని బట్టి చూస్తే మాత్రం రాబోవు భవిష్యత్తులో జగన్ కూడా ఇతర పార్టీలతో కూటమి కట్టడానికి రెడీ అయిపోయారని అర్థమవుతోంది. ఈ విధంగా జగన్ మోహన్ రెడ్డి ఓటమి నుంచి పాఠం నేర్చుకుని ప్రతిపక్షాలన్నింటినీ కూడగట్టుకొని రాబోవు ఎన్నికల వరకు సన్నద్ధం అవ్వబోతున్నట్టు తెలుస్తోంది. నిజంగా జగన్ అనుకున్నది సక్సెస్ అయితే మాత్రం రాబోవు ఎన్నికల్లో చంద్రబాబుకు తప్పక చెక్ పెట్టవచ్చు.

## పీఎం ఆవాస్ యోజన-పట్టణ పథకం కింద
# ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు

మొదటి పేజి తరువాయి

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) 2.0 పథకం మార్గదర్శకాలను కేంద్రం సవరించింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి తమ వాటా నిధుల్ని కేటాయించాల్సిందేనని కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ముసాయిదా మార్గదర్శకాలను ఎన్నికల ముందే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ పంపింది. పేదల ఇళ్ల పథకంలో భాగంగా ఇళ్ల నిర్మాణంలో జాప్యాన్ని పరిశీలించేందుకు ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం తన ప్రతినిధుల బృందాన్ని పరిశీలనకు పంపించింది. నివేదికను అందుకున్న అనంతరం ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) 2.0 పథకం మార్గదర్శకాల్లో మార్పులు చేసింది. సాంకేతికతను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే నిర్మాణాలకు కేంద్రం అదనపు సహకారం కూడా అందించనుంది. సవరించిన మార్గదర్శకాలకే కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపే సూచనలు ఉన్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. గృహనిర్మాణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ (సోమవారం) నిర్వహించనున్న సమీక్షలో అధికారులు ఇదే విషయాన్ని చెప్పనున్నారని తెలుస్తోంది.

3 కోట్ల ఇళ్ల నిర్మాణం లక్ష్యం..

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) 2.0 పథకం కింద 2024-25 కాలంలో దేశవ్యాప్తంగా 3 కోట్ల ఇళ్లు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. రాష్ట్రంలోని పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో నివసించే పేదలకు ఈ పథకం వర్తిస్తుంది. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే మొత్తం 23 పట్టణాభివృద్ధి సంస్థలు ఉన్నాయి. ఈ పథకానికి అర్హులయ్యేవారు ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల నగదుతో పాటు ఉపాధి హామీ పథకం కింద అదనంగా రూ.30 వేల మొత్తం అందనుంది. కాగా వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో సక్రమంగా అమలు చేయలేదని కేంద్రం విమర్శించిన విషయం తెలిసిందే.

# కేసీఆర్‌కి,జగన్‌కి ఎక్కడ చెడింది?

మొదటి పేజి తరువాయి

మరి జగన్ ధర్నా చేస్తే కేసీఆర్ ఎందుకు మద్దతు ఇవ్వలేదు అని చర్చలు నడుస్తున్నాయి.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయింది. సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు కూడా బిఆర్ఎస్ గెలవలేదు. ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీలో చేరిపోతున్నారు. ఇదే టైమ్‌లో ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ సారథ్యంలోని వైసీపీ దారుణంగా ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. గతంలో అధికారంలో ఉండడంతో జగన్, కెసిఆర్ లు పరస్పరం రాజకీయంగా చర్చించుకున్నారు. అయితే ఇప్పుడు ఇద్దరూ ప్రతిపక్షంలో ఉన్నారు. బీఆర్టస్ అధికారం కోల్పోయినా ఆయనపైగానీ, ఆయన పార్టీపైన గానీ ఎలాంటి దాడులు జరగడం లేదు. కాబట్టి కేసీఆర్‌కు అక్కడ వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు.ఏపీలో మాత్రం భిన్న రాజకీయ పరిస్థితులు ఏర్పడ్డాయి. వైసీపీ నేతలు, క్యాడర్‌పై ఎక్కడికక్కడ దాడులు జరుగుతున్నాయి. ఏరోజు ఎవరిని టార్గెట్ చేస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీనిపైనే జగన్ ఢిల్లీ వేదికగా మూడే రోజుల పాటు పెద్ద ధర్నా నిర్వహించారు . ఈ ధర్నాకు ఇండి కూటమిలోని వివిధ రాజకీయ పార్టీల నేతలు సంఘీభావం తెలిపారు.ఆ కూటమిలో జగన్ లేనప్పటికీ వారు మద్దతు ప్రకటించారు.ఇదే సమయంలో చిరకాల మిత్రులైఉండి జగన్‌కు కేసీఆర్ ఎందుకు మద్దతు ప్రకటించలేదని చర్చలు జోరందుకున్నాయి.జగన్ కష్టాల్లో ఉంటే అండగా నిలబడాల్సిన కేసీఆర్ పట్టించుకోపోవటంతో వీరి మధ్య గ్యాప్ వచ్చేసిందనే ప్రచారం జరుగుతోంది.కూతురు కవిత లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటికే జైల్లో ఉన్నారు. మరోవైపు ఎమ్మెల్యేందరూ పార్టీని వదిలిపోతున్నారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై కేసీఆర్ కామెంట్ చేయడంలేదు. అలాగని కాంగ్రెస్ వైఖరిపై విమర్శలు కూడా ఎక్కడా లేవు. ఈ నేపథ్యంలో తొందరలోనే బీజేపీతో కేసీఆర్ పొత్తు పెట్టుకుంటారనే ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారానికి బలం చేకూర్చేవిధంగా నరేంద్రమోడికి వ్యతిరేకంగా కేసీఆర్ ఏమీ మాట్లాడటంలేదు. ఇక జగన్ ధర్నా చేస్తున్న నేపథ్యంలో మద్దతు ఇవ్వాలంటూ అందరికీ ఆహ్వానం పంపారు. అలా కేసీఆర్‌కి కూడా ఆహ్వానం అంది ఉంటుందని చెప్పొచ్చు. మద్ధతుపై కేసీఆర్ కనీసం ప్రకటన చేయకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. జగన్ ఇండియా కూటమివైపు అడుగులు వేస్తున్నారన్న ప్రచారం మీడియాలో నడుస్తోంది. కేసీఆర్ బీజేపీ వైపు వెళ్తున్నారనే ప్రచారమూ ఉంది. ఈనేపథ్యంలోనే ఇద్దరి మధ్య గ్యాప్ ఏర్పడిందని విశ్లేషకులు అంటున్నారు. ఈ ఇద్దరు మిత్రుల వైఖరిపై ఎవరికి ఉండాల్సిన అనుమానాలు వారికి ఉన్నాయి. త్వరలోనే అవన్నీ క్లియర్ అవుతాయని ఆశిద్దాం.

# వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయండి..

మొదటి పేజి తరువాయి



అబద్దపు అప్పులు చూపిస్తున్నారని జగన్ విమర్శలు చేస్తున్నారు. కాగా వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకపోవడం పై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైస్ షర్మిల విమర్శలు కురిపించారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతా అనడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని వైఎస్ షర్మిల అన్నారు. అంతకుమించిన పిరికితనం, చేతకానితనం, అహంకారం ఎక్కడా కనపడవు, వినపడవని మండిపడ్డారు. అసెంబ్లీకి పోకుండా ప్రజాస్వామ్యాన్ని హేళన చేస్తున్నారని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యేగా గెలిచింది చట్టసభల్లో ప్రజల గొంతుక అవ్వడానికా, లేక మీడియా ముందు సొంత డబ్బా కొట్టుకోవడానికా? ఐదేళ్ల పాలన అంతా అవినీతి, దోపిడి అని రాష్ట్రాన్ని మీరు అప్పుల కుప్ప చేసి పెట్టారని నిండు సభలో అధికార పక్షం శ్వేతపత్రాలు విడుదల చేస్తుంటే తాపిగా ప్యాలస్ లో కూర్చుని మీడియా మీట్ లు పెట్టడానికి కాదు ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేను చేసింది. గత మీ పాలనపై విమర్శలకు, అసెంబ్లీలో ఆన్ రికార్డు సమాధానం ఇచ్చుకునే బాధ్యత మీది కాదా..? ప్రజలకు అన్యాయం జరిగితే అధికార పక్షాన్ని ఫ్లోర్ అఫ్ ది హౌస్ లో ప్రశ్నించే బాధ్యత మీది కాదా? అసెంబ్లీకి పోనని చెప్పే మీరు, ప్రతిపక్ష హోదాకే కాదు, ఎమ్మెల్యే హోదాకు కూడా అర్హులు కారు. వెంటనే రాజీనామా చేయండి!! బడికి పోను అనే పిల్లోడికి టీసీ ఇచ్చి ఇంటికి పంపిస్తారు, ఆఫీసుకు పోననే పనిదొంగను వెంటనే పనిలోంచి పీకేస్తారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, అసెంబ్లీకి పోను అంటూ గౌరవ సభను అవమానించిన వాళ్లకు ఎమ్మెల్యేగా ఉండే అర్హత లేదు. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పోనప్పుడు మీరు ఆఫ్రికా అడవులకు పోతారో, అంటార్కిటికా మంచులోకే పోతారో ఎవడికి కావాలి అప్పుడు. అసెంబ్లీకి పోని జగన్ అండ్ కో తక్షణం మీ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలి అని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది." అని ఫైర్ అయ్యారు.షర్మిల వ్యాఖ్యలకు వైసీపీ కౌంటర్ ఇచ్చింది. ప్రతిపక్షంలో ఉండి మరో ప్రతిపక్షాన్ని తిడుతున్న షర్మిలకు ప్రజా సమస్యలు కనిపించవని విమర్శించింది. ఆమె ట్వీట్ చంద్రబాబు నుంచి వచ్చిందో లేక తెలంగాణాలోని ఆయన ఏజెంట్ (రేవంత్ రెడ్డి) దగ్గర్నుంచి వచ్చిందోనని ఎద్దేవా చేసింది. తెలంగాణలో మాయమాటలు చెప్పి పారిపోయి ఆంధ్రప్రదేశ్కి వచ్చిన షర్మిల కంటే స్వార్థపరులు ఉంటారా అని ప్రశ్నించింది.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డి పీఏ ఇంట్లో పోలీసుల సోదాలు..

మొదటి పేజి తరువాయి

శనివారం రాత్రి నుంచి శశికాంత్ నివాసంలో సోదాలు నిర్వహించారు.శనివారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకూ పెద్దిరెడ్డి పీఏ శశికాంత్ ఇంట్లో సోదాలు కొనసాగాయి. సీఐ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సోదాల్లో పోలీసులు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. మొత్తం నాలుగు బాక్సుల్లో కీలక డాక్యుమెంట్లు, ఫైళ్లను ఏపీకి తీసుకెళ్లారు. మరోవైపు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దహనం ఘటనలో రెవెన్యూ సిబ్బంది పాత్ర కూడా ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత అరెస్టులు చేసేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం.మరోవైపు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల ప్రమాదం సంభవించింది. అయితే దర్యాప్తులో ఇది అగ్ని ప్రమాదం కాదని.. ఫైళ్లను తగలబెట్టారని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఈ ఘటనపై అటు పోలీసులు, ఇటు రెవెన్యూశాఖ దర్యాప్తు జరుపుతున్నాయి. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీంతో ఏపీ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా సైతం ఇటీవల మదనపల్లెలో పర్యటించారు. ఘటనపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఈ నివేదికలో ఈ ఘటనకు షార్ట్ సర్క్యూట్ కారణం కాదని సిసోదియా తేల్చారు. ఉద్దేశపూర్వకంగా అగ్ని ప్రమాదం సృష్టించారని.. సీసీ కెమెరాలను కూడా కావాలనే రిపేర్ చేయించలేదని సిసోదియా తన నివేదికలో ప్రభుత్వానికి తెలియజేశారు.ఈ ఘటనకు సంబంధించి మొత్తం 2,440 ఫైళ్లు కాలిపోయాయని.. 700 ఫైళ్లను కాపాడినట్లు సిసోదియా తెలిపారు. వేల ఎకరాల చుక్కల భూములను ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో క్రమబద్ధీకరించారని.. ఇది బయటపడకుండా ఉండేందుకే ఫైళ్లను కాల్చివేశారంటూ నివేదికలు స్పష్టం చేశారు. ఈ ఘటనలో రెవెన్యూ అధికారులు కూడా కీలకంగా వ్యవహరించారని.. వారిని సస్పెండ్ చేయాలని సూచించారు.

# భోజనం పెట్టిన ఇంటికి నిప్పు పెట్టే రకం



సుప్రీంకోర్టు తమను అడిగిందన్నారు. చైర్మన్‌ను మార్చేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పామన్నారు. కమిషన్‌ను రద్దు చేయాలన్న వారి విజ్ఞప్తిని కోర్టు తిరస్కరించిందన్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను రెండేళ్లలో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నప్పటికీ ఏడేళ్లు పడుతోందని విమర్శించారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టును 2021లో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. కానీ అది ఇప్పటికీ పూర్తి కాలేదని విమర్శించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి మరో రెండేళ్లు పడుతుందన్నారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల్లో అవినీతిని తేల్చడానికే తాము కమిషన్‌ను వేశామన్నారు.

తెలంగాణ సాధించినట్లు కేసీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారు... ఆ రికార్డ్స్ తీయండి

తెలంగాణ సాధించానని కేసీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారని... కానీ ఆయన కనీసం పార్లమెంట్‌లో నోరు కూడా తెరవలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్‌లో కేసీఆర్ కనీసం నోరు తెరవకపోయినప్పటికీ తానే తెలంగాణ తెచ్చానని చెప్పడం విడ్డూరమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభలో తాను తెలంగాణ గురించి ఎంత మాట్లాడానో... అదే సమయంలో పార్లమెంట్‌లో కేసీఆర్ ఎంత మాట్లాడారో రికార్డ్స్ తీయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణపై కేసీఆర్ కనీసం నోరు తెరిచారా? అని ప్రశ్నించారు. ఎవరో త్యాగం చేస్తే... ఆ త్యాగాల పునాదుల మీద... ఆత్మబలిదానాలు చేసుకున్న శవాల మీద అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ వారు ఈరోజు తమను తప్పుపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ నగరానికి పెట్టుబడులు తీసుకురావాలని, ఈ పెట్టుబడుల ద్వారా నాటి ఉమ్మడి రాష్ట్రానికి ఆదాయం పెరగాలని 24 గంటల విద్యుత్ ఇవ్వాలని చంద్రబాబు హయాంలో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక హైదరాబాద్ నగరానికి, ఐటీ కంపెనీలకు ఒక్క క్షణం కోత లేకుండా విద్యుత్ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ నేతల ఆక్రోశం, ఆవేదన చూస్తుంటే వారు ఆల్రెడీ చర్లపల్లి జైల్లో ఉన్నట్లుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

### తెలంగాణ అసెంబ్లీలో చంద్రబాబు పేరును ప్రస్తావించిన రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పేరును ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండుమూడుసార్లు ప్రస్తావించారు. విద్యుత్ కమిషన్ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... గురువులకు పంగనామం పెట్టే లక్షణం బీఆర్ఎస్ నాయకులదని విమర్శించారు. మనం దాహంతో ఉన్నప్పుడు గ్లాస్ మంచినీరు ఇచ్చిన వారిని కూడా గుర్తు చేసుకోవడం మన తెలంగాణ వారి లక్షణమన్నారు. ఇరవై సంవత్సరాలు కలిసి పని చేసిన సహచరులను అగౌరవపరచడం సరికాదన్నారు. బీఆర్ఎస్ వారికి తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం అలవాటేనని ఎద్దేవా చేశారు. తనకు మాత్రం అలాంటి గుణం లేదన్నారు. తాను మిత్రులు, సహచరులను బాగా చూస్తానని, పెద్దవారిని గౌరవిస్తానని, ఇది తనకు తన పెద్దలు నేర్పిన సంస్కారం అన్నారు. భోజనం పెట్టిన ఇల్లు, అవకాశం ఇచ్చిన వారి... ఇంటి వాసాలు లెక్కపెట్టడం, ఆ ఇంటికి నిప్పు పెట్టడం బీఆర్ఎస్‌కు అలవాటు అని ధ్వజమెత్తారు. అది వారి డీఎన్ఏలోనే ఉందన్నారు. కేసీఆర్ సత్యహరిశ్చంద్రుడికి ప్రతిరూపం అన్నట్లుగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతున్నారని, కానీ ఆయన విచారణ కమిషన్ ముందుకు వచ్చి వాదనలు వినిపిస్తే వారి నిజాయతీ బయటపడుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి అన్నారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... విద్యుత్ అంశంలో న్యాయ విచారణ కోరిందే బీఆర్ఎస్ సభ్యులని అన్నారు. ఇప్పుడు వద్దని అంటోంది కూడా వాళ్లేనని విమర్శించారు. జగదీశ్ రెడ్డి చర్లపల్లి జైల్లో ఉన్నట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్ ప్లాంట్‌పై న్యాయ విచారణ జరుగుతోందన్నారు. కేసీఆర్ విచారణ కమిషన్ ముందు హాజరు కావాలని డిమాండ్ చేశారు. విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌ను సాయంత్రం నియమిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. 24 గంటల విద్యుత్ ఇవ్వాలని చంద్రబాబు హయాంలోనే నిర్ణయం తీసుకున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. యూపీఏ ప్రభుత్వం నిర్ణయాల వల్ల హైదరాబాద్‌కు ఆదాయం పెరిగిందన్నారు.

# ఏపీ అంటే కేంద్రానికి ఎందుకింత నిర్లక్ష్యం?

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పల్లెలు, పంటలు నీటమునిగి... చూస్తేనే కన్నీళ్లు తెప్పిస్తున్నాయని పేర్కొన్నారు. రైతులు, ప్రజలు అల్లకల్లోలంలో కొట్టుకుని పోతున్నారు... మూలిగే నక్కపై తాటిపండు పడినట్టు మళ్లీ కోనసీమ ప్రాంతం వరదనీటిలో చిక్కుకుంది... మీ నీతి ఆయోగ్ సమావేశం ఇంకా ముగియలేదా ముఖ్యమంత్రి గారూ? అని షర్మిల ప్రశ్నించారు. ఇప్పుడు చేస్తున్న సాయం మీద స్పష్టత ఏదీ? అని నిలదీశారు. "బీహార్ లో వరదలు వస్తే బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు సాయం చేసింది. మరి ఏపీకి ఎందుకు ఇవ్వదు? ఏపీ అంటే కేంద్రానికి ఎందుకింత నిర్లక్ష్య ధోరణి? ఏపీకి చెందిన 25 మంది ఎంపీలు కూడా బీజేపీకే మద్దతు ఇస్తున్నారు కదా... అలాంటప్పుడు ఢిల్లీలో మీ భాగస్వాముల మీద ఒత్తిడి తెచ్చి వరద సాయం, మరిన్ని నిధులు, విపత్తు దళాలు ఎందుకు తీసుకురాలేకపోతున్నారు? ఇప్పటికైనా ప్రాథమిక అంచనా, మధ్యంతర అంచనా జరిపించారా, లేదా? నష్ట పరిహారం మీద ఇంతవరకు స్పష్టత లేదు. ఇవన్నీ వదిలేసి పునరావాస కేంద్రాల గురించి మాత్రమే మాట్లాడుతూ, కనీసం ఎప్పుడు పర్యటిస్తారో కూడా చెప్పకపోవడం ప్రజలను కలచివేస్తోంది. రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రతి రైతు ఎకరానికి రూ.15,000 ఖర్చు చేశాడు. దీంతోపాటే ఆస్తి నష్టం కూడా జరిగింది. మొత్తం నష్టం అంతా కలిపి సుమారు రూ.800 కోట్లు ఉంటుందని అంచనా. ఇంత భారీ ఎత్తున పంట నాశనం అయితే ఆదుకోవాల్సింది ప్రభుత్వమే కదా. కాంగ్రెస్ నాయకులం మెడ లోతు నీళ్లలో మునిగి రైతన్న కష్టాలు మీకు వివరించాం. మా నిబద్ధతతో మీకు పావు వంతు ఉన్నా మీ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపించదు. వెంటనే వరద పీడిత ప్రాంతాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పర్యటించి రైతులను ఆదుకునే కార్యాచరణ అమలులోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది" అంటూ షర్మిల పేర్కొన్నారు.

## 36వ డివిజన్ కార్యవర్గ సమావేశం ఏర్పాటు



వరంగల్ జూలై 30 జనం రిపోర్టర్ : వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 36వ డివిజన్ అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆడెపు వెంకటేష్ పాల్గొని బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతం చేయాలని డివిజన్ పరిధిలోని అనేక సమస్యలు ఉన్నాయని.ఏ సి రెడ్డి నగర్ త్రాగు నీటి కొరత, పుప్పాల గుట్టలోని విఘ్నేశ్వర కాలనీ లో డ్రైనేజీ లేక ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు,చింతల్ లో స్మశాన వాటికలో మెరుగైన సౌకర్యం లేక కనీసం దహనం చేసిన తరువాత స్నానం చేయడానికి నీటి సౌకర్యం లేదని, ఏపార్టీ అధికారం లోకి వచ్చిన మా బ్రతుకులు మారలేదన్నారు. ఈ డివిజన్ 9 బూత్ లు ఉన్నాయాని ఏ బూత్ కు వెళ్లిన అన్ని సమస్యలే ఉన్నాయన్నారు. డ్రైనేజీ సమస్యలు, వీధి కుక్కలు , పందుల సమస్యలు గవర్నమెంట్ స్కూల్లో సౌకర్యలు లేక పిల్లలు అవస్థలుపడుతున్నారు.మురికి కాలువలు శుభ్రం చేయక దుర్గంధం వెదజల్లు తున్నాయిని, దోమలతో పేదలు రోగాల పాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని,చింతల్ ప్రాతంలో బీదలు రోజు వారి పనులు చేసుకునే వాళ్ళు చాలా మంది ఉన్నారని లేబర్ కాలనీ వెళ్లాలంటే సరియైన దారి లేక చుట్టూ తిరిగి వెళ్ళవలసి వస్తుందని లేదా రైలు పట్టాలు దాటవలసి వస్తుందని, రైల్వే ట్రాక్ క్రిందనుండి సొరంగ మార్గం ఏర్పాటు చేయాలనీ డివిజన్ వాసులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డివిజన్ ఉపాధ్యక్షులు దుస్సా శ్రీధర్,బూతు అధ్యక్షులు బంకా రాజ్ కుమార్, జోగు రాజేంద్ర ప్రసాద్, గుండేటి రాజు,సిద్ధ రాజు గుగులోతు సురేష్, జోగు మధు కుమార్,ఆకారపు శేఖర్,అనందాస్ విజయ. తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతి కుటుంబానికి 25 కేజీల బియ్యం సహాయం చేసిన జె ఎల్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్



జూలై 30 జనం రిపోర్టర్ : మంగళవారం రోజున కన్నాయిగూడెం మండలం బుట్టా యిగూడెం గ్రామ పంచాయతీ కి చెందిన జాడి మల్లయ్య తండి జాడి దుర్గయ్య వారం రోజుల క్రితం అనారోగ్యం తో మృతిచెందిన జాడి దుర్గయ్య కుటుంబ సభ్యులను జె ఎల్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జాడి రామరాజు నేత తో పాటు ఫౌండేషన్ సభ్యులు కుటుంబసభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం తో పాటు టమోట ఉల్లిగడ్డ లు అందచేశారు ఈ కార్యక్రమంలో మృతిని కుటుంభ్యులతో పాటు బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం దళిత మోర్చా మండల అధ్యక్షులు సునార్కని లక్ష్మయ్య మాజీ సోసిటీ డైరక్టర్ కొండగొర్ల వెంకటయ్య హరిబాబు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం రైతు నేస్తం.




ఏటూరు నాగారం జూలై 30 జనం రిపోర్టర్ : ఏటూరు నాగారం ఐ టీ డి ఏ వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రతి రైతు కుటుంబానికి 1.లక్ష 50,000 వరకు రుణమాఫీ చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి . పంచాయతీరాజ్ గ్రామ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. లు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రైతులకు 2వ విడత రుణమాఫీ విడుదల కార్యక్రమం నిర్వహించడంతో ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వ్యవసాయ అధికారులు కార్యక్రమంలో రైతులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు. మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి అయుబ్ ఖాన్. జిల్లా కార్యదర్శి ఎండి ఖలీల్ ఖాన్. బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి వావిలాల నరసింహారావు. నాయకులు పర్వతాల లాలయ్య. ఈసం నరసయ్య. ఎండి గౌస్ యూత్ అధ్యక్షులు. మహిళా జిల్లా నాయకురాలు రాధిక. టౌన్ అధ్యక్షులు సులేమాన్. శ్రీనివాస్. పోలబోయిన గోపాల్. గంపల శివకుమార్. సిరాజ్. యూత్ మండల అధ్యక్షులు గద్దల నవీన్. కర్ల తరుణ్ .సర్వ సాయికుమార్. కిరణ్. గణేష్. ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై దాడిని ఖండించిన కుకునూరు జనసేన మండల ప్రెసిడెంట్ మునిశెట్టి యుగంధర్



కుకునూర జూలై 30 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా కుకునూరు మండలం జనసేన మండల అధ్యక్షులు మునిశెట్టి యుగంధర్ ఎమ్మెల్యే పై దాడిని ఖండించి నిరసన తెలిపారు పోలవరం చిర్రి బాలరాజు వాహనం మీద కొందరు దుండగులు రాళ్ళతో దాడి చేయడాన్ని కుక్కునూరు మండల జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ఒక సామాన్యమైన వ్యక్తి చిర్రి బాలరాజు శాసన సభ్యులు గా ఎన్నిక అవడం పట్ల పోలవరం నియోజకవర్గం వ్యాప్తంగా గానే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ప్రజాస్వామ్యం పట్ల, జనసేన పార్టీ పట్ల ఒక గౌరవం నమ్మకం ఏర్పడింది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిసిన రోజు నుండి ప్రతీ రోజు ప్రజలతోనే ఉంటూ వారి సమస్యలు తీరుస్తూ ముందుకు వెళుతున్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను హెలికాప్టర్ సాయంతో రక్షించారు, పెద్దవాగు ప్రాజెక్టు కి గండి పడి, గోదావరి వరదల వల్ల వేలేరుపాడు మండలం తీవ్రంగా నష్టపోతే వివిధ సందర్భాలలో 10రోజుల్లో 5సార్లు మండల పర్యవేక్షణ చేశారు. ఆకస్మికంగా బడిపిల్లల హాస్టల్ లలో, ప్రభుత్వ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిర్వాసితులకు ఇచ్చిన భూములను కొంతమంది భూ బాకాసుర్ల చేతుల్లో ఉంటే వారి కబంద హస్తాల నుండీ విడిపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇవన్నీ నచ్చని దుర్మార్గులు బాలరాజు దూకుడు ఆపాలని దాడులకు పాల్పడు తున్నారు. ఇటువంటి పనులకు బాలరాజు గానీ కూటమి కానీ జనసేన పార్టీ కానీ భయపడదని ఈ సందర్భంగా కుక్కునూరు మండల జనసేన పార్టీ తరపున తెలియజేస్తున్నాం. అదేవిధంగా ఎమ్మెల్యే భద్రత దృష్ట్యా గన్ మెన్స్ ని పెంచాలని, బర్రింకలపాడు కూడలి లో, ఊరిలో పోలీసు గస్తీ ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

## నియోజకవర్గంలో నాకు ఎవరు శత్రువులు లేరు నేను ప్రజల మనిషిని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విచారణకు ఆదేశించిన పోలవరం డిఎస్పి



జీలుగుమిల్లి జూలై 30 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బరంకులపాడు గ్రామంలో అయినా ఎమ్మెల్యే చిరి బాలరాజు నివాస గృహం దగ్గరలో ఎమ్మెల్యే కారు మీద గత రాత్రి దాడి జరిగింది జరిగిన సంఘటన పూర్తిగా ఆకాతయుల పని అని ఎమ్మెల్యే అన్నారు అలాగే పోలవరం డిఎస్పి విచారణకు ఆదేశించారు దర్యాప్తు జరుగుతుంది ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను గత పది సంవత్సరాలనుండి జనం తో మమేకమై సేవ



చేస్తున్నానాను... నాకు గాని జనసేన పార్టీ కి కానీ నియోజకవర్గం లో ఎవరూ శత్రువులు లేరు... విచారణ జరుగుతుంది... మళ్ళీ ఇటువంటి పునరావృతం కాకుండా చూస్తాము. నేను ఎప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కొరకే ఆలోచిస్తాను.. చేస్తాను... నేను క్షేమం...ఎవ్వరు అదర్యాపడొద్దు... ఎప్పుడు మీ సేవకై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

## 150 కోట్లతో జగ్గంపేట నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు డ్రైన్లు పూర్తి చేస్తా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జూలై 30 జనం రిపోర్టర్ : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశంలో మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని మరోసారి నిరూపితం అయ్యేవిధంగా ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం మెటీరియల్ కాంప్రెంటేటివ్లో 2000 కోట్లు మిగిలి ఉన్న నిధులను గత ప్రభుత్వం చేతకానితనం వల్ల ఖర్చు పెట్టలేని నిధులు ఈరోజు పంచాయతీరాజ్ గ్రామీణ ఉపాధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వెలికి తీయడం ఆ నిధులతో నియోజకవర్గాల అభివృద్ధికి కేటాయించడం చాలా అభినందనీయమని జగ్గంపేట నియోజకవర్గానికి 150 కోట్లు కేటాయించుకుని జగ్గంపేట పంచాయతీకి 10 కోట్లు గోకవరం పంచాయతీకి 10 కోట్లు నిధులతో డ్రైనేజీ సిమెంట్ రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసుకుని ప్రతి గ్రామంలో కూడా 100% సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. అది కూడా 2024 సంవత్సరం పూర్తి అయ్యేసరికి పనులు చేయడానికి టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామాల్లో ఎస్టిమేట్లు తయారుచేసి పంపించాలని కోరారు. నిబద్ధత కల పనిచేయగల ముఖ్యమంత్రి చంద్రబాబు అనడానికి నిదర్శనం ఈరోజు ఈ నిధులను తీసుకురావడమేనని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, గోవిందపురం సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు, పాట్రు కృష్ణ, కొల్లు రామకృష్ణ, కమ్మిల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపకరణాల మంజూరు గుర్తింపు శిబిరము.




కాకినాడ జిల్లా ,జగ్గంపేట , జూలై 30 జనం రిపోర్టర్ : కాకినాడ జిల్లా కలెక్టర్ ఆదేశములతో సంస్థ వారి సహకారంతో జగ్గంపేట నియోజకవర్గంలో గౌరవ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు ఈ దిగువ పేర్కొన్న సహాయ ఉపకరణముల కొరకు గుర్తింపు శిబిరము. ఆగష్టు 3వ తారీఖున ఉదయం 9 గంటలకు జగ్గంపేట కార్యాలయం వద్ద గుర్తింపు శిబిరం నిర్వహిస్తారు. గుర్తింపు ఉపకరణములు వివరములు. మూడు చక్రంల సైకిల్. 2)వీల్ చైర్స్. 3)చంక కర్రలు. 4)కృత్రిమ కాళ్లు. 5)కాలిపర్స్. 6)రోలెటర్స్. 7)చెవి మిషన్లు.8) వాకింగ్ స్టిక్స్. 9)మానసిక ప్రతిభావంతుల పిల్లలకు %మీజుజు ఖఊం%10) లెప్రసీ సోకినవారికి ఏ డి ఎల్ కిట్స్ 11)సిపి చైర్ బ్యాటరీ ఆపరేటెడ్ మూడు చక్రాల సైకిల్. పై సహాయ ఉపకరణములు గుర్తింపు కొరకు హాజరగువారు ఈ దిగువ పేర్కొన్న ధ్రువ పత్రములు మరియు నకళ్ళతో హాజరు కాగలరు. 1)సదరము ధ్రువీకరణ పత్రము. :2)రేషన్ కార్డు. 3)ఆధార్ కార్డు. 4)యు డి ఐ డి కార్డు ముఖ్య గమనిక. మోటార్ సైకిల్ మినహా అన్ని ఉపకరణములకు కనీసం 40 శాతం వైకల్యం తప్పనిసరి. బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందడానికి 80% శారీరిక వికలాంగత్వం (చేతులు బాగుండి కాళు వికలాంగత్వం కలిగి ఉన్న దివ్యాంగులు మాత్రమే) లబ్ధిదారుడు గత మూడు సంవత్సరాలలో ఈ ఉపకరణములు తీసుకున్నవారు అర్హులు కారు. సహాయ వస్తు పరికరాములను. గుర్తింపు కొరకు ఉద్దేశించిన ఈ శిబిరము అర్హులైన దివ్యాంగులు వినియోగించవలసిందిగా కోరుచున్నాము.

## నాలుగోసారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన అయ్యప్ప...



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జూలై 30 జనం రిపోర్టర్ : ఆపన్నబ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం విజయవాడలోని కౌతా వారి భవనం లో జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమాఖ్య ముఖ్య సభ్యుల సమక్షంలో కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశం లో 24-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.దీనికి మన జగ్గంపేట గ్రామ పురోహితులు,గురుస్వామి, జ్యోతిష్యసిద్ధాంతి అయిన మామిళ్ల పల్లి అయ్యప్ప మరో సారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా అర్చక పురోహిత విభాగం కు గాను ఎన్నిక అయ్యారు. అర్చకులపై, పురోహితుల పై గత ప్రభుత్వ హయాంలో జరిగిన దాడులపై స్పందించిన తీరు,వారికి న్యాయం చేసే విధంగా చేసిన కృషిని గుర్తించి రాష్ట్ర కమిటీ ఈ సారి కూడా అయ్యప్పను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకున్నారు.ముఖ్యంగా కాకినాడ, రాజమండ్రి, భీమవరం,కాళహస్తి,తదితర ప్రాంతాలలో జరిగిన బ్రాహ్మణుల ఇబ్బందులపై వ్యవహరించిన తీరు,ముఖ్యంగా అన్నవరం లో అర్చక,పురోహితుల వేలం పై పురోహితుల కు జరగబోయే ఇబ్బందిని గుర్తించి జిల్లాలోని అన్ని సంఘాల సభ్యులను ఒకచోటికి చేర్చి సరైన ప్రణాళికతో సమస్యని ఎదుర్కొని విషయాన్ని అప్పటి జనసేన నాయకులు తేజోమూర్తుల మూర్తి ద్వారా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి విషయాన్ని తెలియచేసి ఈ విషయం పై సాక్షాత్తు పవన్ కళ్యాణ్ స్పందించే విధంగా జరిగిన అన్యాన్యాన్ని ఎదుర్కొన్న తీరును, తర్వాత యావత్ బ్రాహ్మణ్యం మాకోసం,మా సమస్యల కోసం నిలబడడానికి ఒక నాయకుడు నిలబడ్డాడు అనే భావన,భరోసాను కల్పించడం లో,తర్వాతి పరిణామాలలో కూటమి గా పార్టీలు ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణులు ఈ ఉమ్మడి కూటమికి మద్దతును ఇచ్చేలా,అందరూ ఎన్నికల వేల ఉదయాన్నే బూత్ లకు వెళ్లి ఓట్లు వేసేలా ప్రణాళిక లను అమలు చేసిన తీరును గుర్తించి రాష్ట్ర కార్యదర్శి గా నియమించారు.ప్రధాన విభాగానికి రాష్ట్ర అధ్యక్షులుగా జ్వాలాపురం శ్రీకాంత్(అనంతపురం)ప్రధాన కార్యదర్శి గా గురుమూర్తి(మడకశిర) కోశాధికారిగా కౌతా సంస్థల ప్రతినిధి సుబ్బారావు (విజయవాడ),రాష్ట్ర అర్చక పురోహిత విభాగానికి అధ్యక్షునిగా కలసపాటి లక్ష్మి నారాయణ (కాణిపాకం) ,మహిళా విభాగం అధ్యక్షురాలిగా శ్రీమతి కౌసల్య,ఎన్నికైనట్లు అయ్యప్ప ఒక ప్రకటన లో తెలియచేసారు.

## గజ ఈతగాళ్లకు స్విమ్మింగ్ డ్రస్సులు పంపిణీ..

### అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్..



బాపట్ల జిల్లా జూలై 30 జనం రిపోర్టర్ : సముద్ర తీరంలో ఎంతోమంది ప్రమాదవశాస్తూ మునిగిపోతూ మరణించే వారిని కూడా కాపాడి వారికి పునర్జన్మను ఇస్తున్న గజ ఈతగాళ్లను మనం ఎంతైనా అభినందించాలని, అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువమంది బాపట్ల జిల్లా సూర్యలంక సముద్ర తీరాన్ని సందర్శించడానికి అనేకమంది భక్తులు యాత్రికులు శని ఆదివారాలు వచ్చాయంటే సూర్యలంక బీచ్ కళకళలాడుతూ ఉంటుంది. సరదాగా కుటుంబ సభ్యులతో హాయిగా ఆహ్లాదకరంగా గడపడానికి బీచ్ కి అనేకమంది సందర్శిస్తూ ఉంటారు.. అయితే ప్రస్తుతం కాలంలో సూర్యలంక సముద్ర తీరంలో కొంతమంది యువకులు సముద్రంలో కొట్టుకుపోయి మరణించిన విషయం చాలా బాధాకరమని ఇటువంటి ప్రమాదలు జరగకుండా సూర్యలంక బీచ్ లో గజ ఈతగాళ్లను పోలీస్ శాఖ ఏర్పాటు చేశారు.. సూర్యలంక బీచ్ లో వేలాదిమంది వస్తుంటారు. అయితే గజ ఈతగాళ్లను గుర్తుపట్టేందుకు వారికి సిమ్మింగ్ డ్రస్సులను అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ సూర్యలంక తీరంలో 20 మంది గజ ఈతగాళ్లకు స్విమ్మింగ్ డ్రస్సులను పంపిణీ చేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: సముద్ర తీరంలో గజ ఈతగాళ్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదని వారి ప్రాణాలను తెగించి ఎదుటివారి ప్రాణాలను కాపాడుతున్న వారిని ముందుగా అభినందించారు.. తీరంలో అనేకమంది యాత్రికులు వస్తుంటారు వారిలో ప్రముఖంగా కనిపించడానికి సిమ్మర్లకు ప్రత్యేకమైన దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. సూర్యలంక సముద్ర తీరానికి వచ్చే భక్తులు ఎక్కువ లోతుకు వెళ్లకుండా పోలీస్ వారి సూచనను పాటిస్తూ, ఆహ్లాదకరంగా ఆనందంగా గడిపి వారి వారి గృహాలకు క్షేమంగా చేరాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, పొట్నూరి బాలకృష్ణ, చేజర్ల సతీష్, గొర్ల ఆంజనేయులు, పులిగడ్డ శ్యాంప్రసాద్, కర్పూరపు శ్రీనివాసరావు, వేదాంత దెవలపర్స్ సోమశేఖర్, మెరైన్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు...

## ఆర్ టి సి కొత్త బస్సు ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవి కుమార్



ఆమదాలవలస జూలై 30 జనం రిపోర్టర్ : పట్టణం లో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నుంచి బత్తిలి వెళ్లే కొత్త ఆర్టీసీ బస్సును నియోజవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని తెలియజేస్తూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. అలాగే ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రవాణ సౌకర్యం కోసం కొత్త బస్సు లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీఅధికారులు. టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు

## చిన్నారి చర్విత జన్మదినాన రక్తదాన శిబిరం

- హాయ్ బేకరీలో ప్రాణదాతలు
- రక్త దాతలు నిజమైన హీరోలు
- మెండ.దాసు నాయుడు



శ్రీకాకుళం జూలై 30 జనం రిపోర్టర్ : రక్త దాతలు నిజమైన హీరోలని, నిస్వార్ధ సేవకులుగా ప్రాణాలు నిలిపే రక్తదాతలకు వందనాలని తెలుగుదేశం జిల్లా తెలుగు యువత అధ్యక్ష్యులు మెండ.దాసు నాయుడు మంగళవారం అన్నారు. స్థానిక మిల్ జంక్షన్ హాయ్ బేకరీ అధినేత కనుగులా రాము, లక్ష్మీల గారాల పట్టి చర్విత జన్మదినం సందర్భంగా హాయ్ బేకరీ, కుటుంబ సభ్యులతో పాటు, సిబ్బంది స్వచ్చందంగా పాల్గొని రక్తపు సిరాను న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు మేనేజర్ డా.టి.మణికంఠ ఆధ్వర్యంలో అందించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న మెండ.దాసు నాయుడు మాట్లాడుతూ హాయ్ బేకరీ కనుగుల.రాము కుమార్తె చర్విత జన్మదినంలో భాగంగా ఒక స్వచ్ఛమైన మనసుతో ఆలోచించి, సమాజానికి మంచి చెయ్యాలనే తపనతో రక్త దాన శిబిరాన్ని నిర్వహించటం హర్షణీయమని, అందరూ ఇలా ఆలోచిస్తే ప్రతీ వేడుకలో రక్తదాతలుగా మారి రక్త కొరత లేని జిల్లాగా నిలుస్తుందనటంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారి తల్లి తండ్రులు, రాము, లక్ష్మి, కుమారుడు అనిల్, పెద్ద నాన్న అప్పన్న, చిన్నారావు, కుటుంబ సభ్యులు, హాయ్ బేకరీ సిబ్బంది, రక్త దాతలు, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ కే.వెంకట.రమణ, డాక్టర్.మెట్ట స్వర్ణలత, సభ్యులు సతీష్, కె.శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొర్లకోట గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం

-జనసేన సీనియర్ నాయకుడు పేడాడ. ప్రసాద్ రావు

-సభ్యత్వ పొందిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన పేడాడ. ప్రసాద్ రావు





ఆమదాలవలస జూలై 30 జనం రిపోర్టర్ : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో నన్ను భాగస్వామ్యం చేసిన జనసేన ఆమదాలవలస నియోజవర్గం ఇన్ చార్జ్ పేడాడ.రామ్మోహన్ రావు కి అలాగే కొర్లకోట గ్రామంలో సభ్యత్వం పొందిన జన సైనికులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అనంతరం జనసేన సీనియర్ నాయకుడు పేడాడ. ప్రసాద్ రావు మాట్లాడుతూ జనసేన పార్టీ గత కొద్దిరోజుల క్రితం పార్టీ సభ్యత్వ నమోదు ప్రవేశపెట్టింది. ఈనెల 18 నుంచి ప్రారంభమైనఈ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి సైతం చాలామంది పార్టీ శ్రేణులు అభిమానులు కూడా మంచి స్పందన ఇచ్చినట్లు తెలుస్తుందని అని అన్నారు. ఆదివారంతో జనసేన సభ్యత కార్యక్రమం ముగియాల్సి ఉండగా విశ్లేష స్పందన రావడంతో మరొక వారం రోజులు పాటు పొడిగించినట్లు జనసేన సీనియర్ నాయకులు పేడాడ. ప్రసాద్ రావు తెలియజేశారు. పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి 5 లక్షలు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తు గాయాలైతే 50వేల రూపాయలు భీమా వర్తిస్తుందన్నారు. కొర్లకోట గ్రామంలో నిర్వహించిన జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని 150 సభ్యత్వాలను చేపట్టడంతో సభ్యత్వ పొందిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## చారు మంజుధర్ 52వ వర్ధంతి సభ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జూలై 30 జనం రిపోర్టర్ : జూలై 29 న సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో చారు మజుందార్ 52వ వర్ధంతి సభ జగ్గంపేట మండలం గొవింద పురం గ్రామ రామాలయం సెంటర్లో ఘనంగా జరిగింది. దీనికి గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రజలు హాజరైయ్యారు. ముందుగా అమరవీరులకు జోహార్లు అర్పించారు. చారు మజుందార్ చిత్రపటానికి పూలమల లేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హాజరు అయిన జక్కంపూడి రాజు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నక్సలైట్ ఉద్యమం పుట్టుక పేద వర్గాలకు రాజ్యాధికారం రావాలన్నా లక్షం తొ ఏర్పడింది. దీని కోసమే చారు మజుందార్ విప్లవ కమ్యూనిస్టు పార్టీని నిర్మించారన్నారు. దానినే నేడు నక్సలైట్ పార్టీగా పిలుస్తున్నారు. ప్రస్తుత భారతదేశ పరిస్థితుల్లో పాసిస్టులు రాజ్యమేలుతున్న తరుణంలో దీనికి వ్యతిరేకంగా ఈరోజు ప్రజా ఉద్యమాలే ప్రధాన ఎజెండాగా సిపిఎంఎల్ లిబరేషన్ ఏర్పడిందన్నారు. గతంలో రహస్యంగా ఉన్న ఈ పార్టీ ఈరోజున ప్రజా బహుళయంలోకి అడుగు పెట్టి ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసి విశాల ఫాసిస్టు వ్యతిరేక సంఘటనలో బాగంగా పార్లమెంటు కు ఇద్దరు సభ్యులు కూడా పంపించింది. ఈరోజు బిజెపి గ్యాంగ్ లు చెస్తున్న దాడులు ఎదుర్కొనేందుకు పార్లమెంటు లోపల, పార్లమెంటు బయట ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత పాలనకి ఇప్పుడు పాలనకు పెద్ద తెడా ఏమి లేదు అని అన్నారు. ఈ సభలో నాగులపల్లి అచ్చారావు,కొరుకొండ మరిడమ్మ,పినపర్తి నాగశేషు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు: సర్పంచ్ రమణీ



రాజవొమ్మంగి, జూలై 30 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ గొల్లపూడి రమణి,తెదేపా మండల అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన ఎంపిడిఓ యాదగిరీశ్వరరావు,ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సమక్షంలో పంచాయితీ పరిధిలోని ఏఎన్ఎంలు, అంగన్వాడీలు,ఆశావర్కర్లు,ఎస్ హెచ్ జి కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దిరాజు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించడంతో పాటు వ్యాధులు బారిన పడకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను విధిగా తెలియజేయాల్సిన భాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ మల్లేశ్వరరావు,పంచాయితీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు

## ఆపదలో ఉన్నవారికి అందరూ చేయూత ఇవ్వాలి



బాపట్ల **జూలై 30 జనం రిపోర్టర్ :** ఆపదలో ఉన్నవారికి అందరూ చేయూతనివ్వాలని బాపట్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బి ఎస్ నారాయణ బట్టు అన్నారు. సోమవారం రాత్రి గణప వరంలోనే చిన్న పులుగువారి పాలెంలో జరిగిన కోమట్ల సైదాబ్ రెడ్డి కుటుంబానికి అగ్నిప్రమాదస్తులకి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు టార్పాలిన్ పట్టాను తాత్కాలిక గుడారానికి, వంట సామాగ్రి, దుస్తులు, కొంత నగదు ఇచ్చినారు. ఈ సందర్భంగా కర్లపాలెం మండలం డిప్యూటీ తాసిల్దార్ ఎస్ కె సలీమా మాట్లాడుతూ అగ్ని బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకురాటం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ చైర్మన్ ఈ పోలీసు రావు, బాపట్ల రెడ్ క్రాస్ ప్రతినిధులు రమణబాబు, శ్రీనివాసరావు, రాయుడు, కర్లపాలెం ఆర్ ఐ శ్రీనివాసరావు , వీఆర్వోతదితరులు పాల్గొన్నారు.

## హైదర్ నగర్ డివిజన్ రోడ్డుపై ఏర్పడిన మంజీర పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు చేస్తున్న జలమండలి అధికారులు



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, **జూలై 30 జనం రిపోర్టర్ :** ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన మరమత్తు పనులు పూర్తి చేసి నీటి సరఫరా కి ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఇంకా ఎక్కడైనా లీకేజ్ అయ్యే పరిస్థితి ఉన్న పైప్ లైన్ లను గుర్తించి లీకేజీ మళ్ళీ సంభవించకుండా వాటిని కూడా సరిచేయాలని సూచించారు. డివిజన్ లో ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా కిందిస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అధికారులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సూచించారు. అదేవిధంగా మరమ్మత్తు పనులకు ప్రజలు సహకరించి పోలీసుల సూచనలు పాటించాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, తెలిపారు. జెఎన్ టియు ప్రధాన రహదారి నుండి అడ్డగుట్ట, హెచ్ఎంటి హిల్స్, ఆదిత్య నగర్ మీదుగా ప్రగతి నగర్ కు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతాయని మంజీర పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు చేపట్టే సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, ట్రాఫిక్ పోలీసు అధికారులకు సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న అడ్డంకులను, రోడ్డుకి అడ్డంకిగా ఉన్న వాటిని తొలగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని, చుట్టూ ప్రక్కల ఉన్న వాళ్ళు వాహనాలు రోడ్ల పై పార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బందులకు గురిచేయవద్దు అని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, తెలియజేసారు. అదేవిధంగా ప్రతి కాలనీ, బస్తీలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తానని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని. మీ కాలనీ లలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నన్ను కానీ, కార్పొరేటర్ కార్యాలయాన్ని కానీ సంప్రదించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిజిఎం నాగప్రియ, మేనేజర్ ప్రశాంతి, ఇంజనీరింగ్ అధికారులు డీఈ రమేష్, ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, నాయకులు పోతుల రాజేందర్ కాలనీ వాసులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, సుబ్బా రావు, కిషోర్ బాబు, భరత్ తదితరులు పాల్గొన్నారు..

## పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరిస్తాం



రేపల్లె **జూలై 30 జనం రిపోర్టర్ :** పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్క రించేందుకు చర్యలు తీసుకు ఒటున్నట్లు రాష్ట్ర రెవెన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ సూచనలు మేరకు వారి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు మంగళవారం స్థానిక మౌంట్ ఫోర్ట్ పాఠశాల సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నామని ఆయన తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలను జారీ చేసినట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంతాన్ని సాయికుమార్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు

## దాన సరఫరా చేసి .... పాడి రైతులను ఆదుకోండి

– రైతు మోడెం నరేష్ అవసరం

– డెభై ఐదు టన్నులు వస్తుంది డిఎహెచ్ పుల్లయ్య వెల్లడి

– ప్రతి రైతుకూ సకాలంలో అందిస్తాం



వి.ఆర్.పురం, **జూలై 30 జనం రిపోర్టర్ :** వరదల వలన మేత లేకుం డాపోయింది తక్షణమే పశువుల దాన సర్ఫ రచయాలని రేఖపల్లి గ్రామానికి చెందిన మోడెం నరేష్ అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వెటర్నరీ జిల్లా పశుసంవర్ధక శాఖ డి ఏ హెచ్ ఓ డాక్టర్ ఎన్. నరసింహులు డిడి డాక్టర్ అహ్మద్ షరీఫ్, ఏ డి యూ. వెంకటేశ్వరరావు, బి ఏ ఎస్ డాక్టర్ ఎం. రాజేశ్వరి, వెట్లరీ సిబ్బందిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా రైతూ మొడెం నరేష్ మండలం లోని పాడి రైతుల సమస్యలు గురించి వారికి వివరించారు. శబరి గోదావరి వరదల కారణంగా పశువులను మేత లేక తీవ్రనష్టం వాటిల్లుతుందని. మండల పరిధిలో అంట వరదల నీరు చేరి గడ్డి తదితర మేత లేకుండా పోయిందన్నారు. తక్షణమే పశువులకు మేత దొరకక మూగజీవాలు మృత్యువాత పడతాయని అన్నారు. పశుసంవర్ధక శాఖ డి ఏ హెచ్ ఓ డాక్టర్ ఎన్. నరసింహులు మాట్లాడుతు తక్షణమే దాన సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని రేపటికల్లా డెభై టన్నులు దాన వస్తుందని వచ్చిన వెంటనే రైతులకు అందజేస్తామని ఈ మండలంలో ఉన్న ప్రతి రైతుకు చేరేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ విషయంపై స్పందించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వి ఆర్ పురం మండలం యాదవ సంఘం మండల జాయింట్ సెక్రెటరీ మోడెం రాజేష్ . వెటర్నరీ డాక్టర్ రాజేశ్వరి , వెటర్నరీ అసిస్టెంట్ చీమల కృష్ణార్జున రావుసిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి కార్యకర్త అవనిగడ్డ శ్రీనివాసరావు అకాల మృతి



రేపల్లె **జూలై 30 జనం రిపోర్టర్ :** స్థానిక 23వ వార్డుకు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ కార్యకర్త అవనిగడ్డ శ్రీనివాసరావు అకాల మృతి బాధాకరమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఫోన్ ద్వారా తెలియజేశారు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 29నే తన పుట్టినరోజు జరుపుకున్న శ్రీనివాసరావు అనుకోని విధంగా మృతి చెందటం పార్టీకి తీరంలోటని ఆయన తెలియజేశారు శ్రీనివాసు మృతదేహాన్ని పట్టణ వైఎస్ఆర్సిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ వైస్ చైర్మన్ లు జి ప్రశాంత్ కుమార్ టికెవి గుప్త కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడదాం..!!

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ **జూలై 30 జనం రిపోర్టర్ :** వికారాబాద్. ప్రతి ఒక్కరు కనీసం ఒక్క మొక్కనైనా నాటి.. ప్రకృతిని కాపాడడం మన అందరి బాధ్యత అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు.. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు ఏ.సి.ఆర్ కాలనీలో గల మున్సిపల్ పార్కులో చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ మొక్కను నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్ చందర్ నాయక్, కౌన్సిలర్లు మాలే గాయత్రి లక్ష్మణ్, మొముల స్వాతి రాజ్ కుమార్, శ్రీదేవి సదానంద్ రెడ్డి, నాయకులు మొముల రాజ్ కుమార్, పరశు



రాం నాయక్, స్థానిక నాయకులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో అంబులెన్స్ ఏర్పాటు:ఎమ్మెల్యే ఎం శిరీషా దేవి




రాజవొమ్మంగి, **జూలై 30 జనం రిపోర్టర్ :** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో అత్యవసర పరిస్థితుల్లో నియోజకవర్గంలోని ప్రజల వైద్య సేవలు కొరకు సొంత నిధులతో అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని మంగళవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి తెలిపారు ఆసుపత్రిలో మరణించిన మృతిదేహాలను ఎటువంటి రుసుమం లేకుండా వారి స్వగ్రామాలకు తరలించేందుకు అంబులెన్స్ ఏర్పాటు చేశామన్నారు కొన్నికొన్ని అత్యవసర సమయాల్లో ప్రజలకు గవర్నమెంట్ అంబులెన్స్ లు అందుబాటులో లేకపోవడంతో నియోజకవర్గంలో ప్రజా ప్రయోజనార్థం వైద్య సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు ఈ అంబులెన్స్ సౌకర్యాన్ని నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు అంబులెన్స్ ఏర్పాటుపై నియోజకవర్గ ప్రజలు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దంపతులుపై హర్షం వ్యక్తంచేశారు

## ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులంతా సమ్మె పోరాటానికి సిద్ధం కండి....

–సమ్మెతోటే హక్కుల సాధన,పోరాడి సాధించుకున్న హక్కుల రక్షణ సాధ్యం...

–ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి పిలుపు....




రామగుండం **జూలై 30 జనం రిపోర్టర్ :** మంగళవారం ఎన్టీపీసీ ఐఎఫ్టియు కార్యాలయంలో ఎన్టిపిసి బ్రాంచ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ. ఎన్టిపిసి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమతో అనేక అవార్డులు పొందుతున్నది, చేసిన ఒప్పందాలను సైతం యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయకుండా వేధింపులకు గురిచేస్తుంది, పోరాడి సాధించుకున్న హక్కులను సైతం కాలరాస్తున్నది, కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లపై గతంలోనే ఒప్పందం కుదిరినా యాజమాన్యం నేటికీ అమలు చేయడం లేదు. తెలంగాణ ప్రాజెక్టులో కార్మికుల పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించాలి, ఏడాది పరిమితితో కూడిన గేట్పాస్లు జారీ చేయాలి, కార్మికుల వైద్య పరీక్షల అంశం ఎత్తివేయాలి, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న పోలీసు వెరిఫికేషన్ విధానం తొలగించాలి, సెక్యూరిటీ కోసమని ప్రారంభించిన పంచింగ్ పద్ధతిని వేతనాల కోసం వినియోగించరాదు, 60ఏళ్ల వయసు దాటిన కార్మికుల గేట్పాస్ల నిలిపివేత సరికాదు, ధన్వంతరి ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయాలి, గత వేతన ఒప్పందం 15 ఆగస్టు 2022న. ముగిసింది. దీంతో కొత్త వేతన సవరణ కోసం అదే ఏడాది ఆగస్టు 22న. ఎన్టీపీసీ ప్రాజెక్టు లేబర్ గేట్ వద్ద కాంట్రాక్టు కార్మికులు, కార్మిక సంఘాల నేతలు ఎన్టీపీసీ యాజమాన్యం, కార్మిక సంఘాలు, కార్మిక శాఖ అధికారుల సమక్షంలో కాంట్రాక్టు కార్మికుల వేతన సవరణపై జరిగిన ఒప్పందం అమలు కాకపో వడం బాధాకరం, కార్మికులకు హక్కులు కల్పించకపోవడం, శాంతియుత ఉద్యమాలపై లాఠీచార్జి చేయడం శోచనీయం. కాంట్రాక్ట్ కార్మికులంతా తమ హక్కుల సాధనకై సమ్మెకు సిద్ధంగా ఉండాలని, సమ్మె తోటే హక్కుల పరిరక్షణ సాధ్యమని కాంట్రాక్టు కార్మికులందరికీ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు ప్రగతిశీల కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ పిలుపునిస్తున్నది. కలిసి వచ్చే అన్ని శక్తులను కలుపుకొని కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం, అవసరమైతే సమ్మెనోటీసు ఇచ్చి సమ్మెకు అయినా సిద్ధంగా ఉన్నామని కాంట్రాక్టు కార్మికులంతా కూడా సమ్మెకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, ఎన్టిపిసి బ్రాంచ్ అధ్యక్షులు మార్త రాములు ప్రధాన కార్యదర్శి తూల్ల శంకర్, గుమ్మడి వెంకన్న ,గూడూరి వైకుంఠం, నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, మాటేటి పోషం, ఇనుగాల రాజేశ్వర్, కలవల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడదాం..!!

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ **జూలై 30 జనం రిపోర్టర్ :** వికారాబాద్. ప్రతి ఒక్కరు కనీసం ఒక్క మొక్కనైనా నాటి.. ప్రకృతిని కాపాడడం మన అందరి బాధ్యత అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు.. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు ఏ.సి.ఆర్ కాలనీలో గల మున్సిపల్ పార్కులో చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ మొక్కను నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్ చందర్ నాయక్, కౌన్సిలర్లు మాలే గాయత్రి లక్ష్మణ్, మొముల స్వాతి రాజ్ కుమార్, శ్రీదేవి సదానంద్ రెడ్డి, నాయకులు



మొముల రాజ్ కుమార్, పరశురాం నాయక్, స్థానిక నాయకులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ ఆర్యవైశ్య మహాసభ కల్చరల్ కమిటీ చైర్మన్ గా అవ్వారు నియామకం.



పొన్నూరు **జూలై 30 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుల ఎన్నిక సోమవారం జంగారెడ్డిగూడెం లోని ఆర్యవైశ్య కార్యాలయంలో జరిగింది. ఈ ఎన్నికల్లో పొన్నూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు అవ్వారు వెంకటేశ్వరరావు మహాసభ కల్చరల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్న రామసత్యనారాయణ అవ్వారుకు నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఆర్యవైశు ్యలు అవ్వారుకు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ దేశంలో ఒక చరిత్ర..!!

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్. **జూలై 30 జనం రిపోర్టర్ :** తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అని ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన మాట్లాడుతూ ఆదేశాల మేరకు రైతులకి రూ.2 లక్షల రుణమాఫీ చేయడం అనేది భారతదేశ చరిత్రలోనే మొదటిదని, ఈ ఘనత సాధించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులందరి తరపున ధన్యవాదాలు అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ కొని యాడారు. ఈరోజు రెండవ విడత రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా చైర్



పర్సన్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ప్రతి రైతు కుటుంబానికి రూ. 2 లక్షల రుణమాఫీ చేయడంలో భాగంగా మొదటి విడతలో వికారాబాద్ జిల్లాలో 46633 మంది లబ్ధిదారులకు రూ.256.26 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. 2వ విడత రుణమాఫీలో భాగంగా జిల్లాలో 26438 మంది లబ్ధిదారులకు రూ.262.64 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది. మన ఒక్క జిల్లాకే రెండు విడతలలో రూ.500 కోట్ల పైనే నిధులు ఖర్చు అయ్యాయి. రుణమాఫీ అయిన ప్రతి రైతు మళ్ళీ రుణం తీసుకునే అవకాశం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతి రైతు రుణపడి ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు రుణమాఫీ చెక్కులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, జిల్లా సహకార అధికారి ఈశ్వరయ్య, అన్ని మండలాల పిఎసిఎస్ చైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.

## మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో రైతు సోదరీ మణులకు రెయిన్ కోట్లు పంపిణీ

### అన్నం పెట్టే రైతును ఆరోగ్యంగా చూసుకోవడమే మా లక్ష్యం

### ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ....



రామగుండం **జూలై 30 జనం రిపోర్టర్ :** రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పాలకుర్తి మండలంలో వారి సతీమణి మనాలి ఠాకూర్ పంట పొలాల్లో రైతులతో మమేకమవుతున్న విషయం తెలిసిందే. రైతు సోదరీమణుల విజ్ఞప్తి మేరకు మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో రెయిన్ కోట్ల పంపిణీ కు శ్రీకారం చుట్టారు .బసంత్ నగర్ పంట పొలాల్లో నాట్లు నాటుతున్న రైతు సోదరీ మనులకు రెయిన్ కోట్లు పంపిణీ చేసిన రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ ఎమ్మెల్యే సతీమణి మనల్ని ఠాగూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లో భాగంగా రైతులకు రుణమాఫీ కూడా చేయడం జరిగింది. రైతన్నలంతా ఎలాంటి దిగులు పడాల్సిన అవసరం లేదు, కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు రాజ్యం అని రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, పలు రైతన్నలకు ఉపయోగపడే విధంగా సంస్కరణలు రూపొందిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని ,రైతుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటారని అలాగే పంట ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి, అలాగే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి, ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కి, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాకూర్ కి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు, వివిధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి...

### -అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్....



రామగుండం **జూలై 30 జనం రిపోర్టర్ :** మండలంలో రెవెన్యూ అధికారులు తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ రామగుండం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు. మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్యాలయ సిబ్బంది విధులు, కార్యాలయాల రికార్డులు, పెండింగ్ ధరణి దరఖాస్తులు, ప్రజావాణి, సీఎంఓ కార్యాలయ దరఖాస్తులు, మెసేజ్ ల ద్వారా జారీ చేసే వివిధ సర్టిఫికెట్లు మొదలగు అంశాల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. ప్రతిరోజు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలతో మమేకం కావాలని వారి సమస్యలను ఓపికతో వినాలని అన్నారు. ప్రజా సమస్యలను సత్యం వేరే పరిష్కరించేందుకు కృషి చేయాలని ,కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, జీఎల్ఎం, డేటా కరెక్షన్, టిఎం 33 మొదలగు దరఖాస్తుల పరిష్కారానికి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమం సీఎం కార్యాలయం నుంచి వచ్చే దరఖాస్తులను పరిశీలించి సదరు సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. కార్యాలయ సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలని తగు సూచనలు చేశారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రామగుండం మండల తహసిల్దార్ , సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## నేత్రాలను దానం చేసి నలుగురికి ఆదర్శమైన మైరాల చక్రరావు



ఏలేశ్వరం, **జూలై 30 జనం రిపోర్టర్ :** ఎర్రవరం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు మైరాల చక్రరావు తన మరణానంతరం మరోకరికి కంటీ చూపును అందించాలని ఆక్షాంక్షతో తన నేత్రలను దానం చేశారు. చక్రరావు మంగళవారం ఉదయం వృద్దప్యతో తన స్వగ్రామంలో మరణించారు. దీంతో రాజమహేంద్రవరంకు చెందిన రాధాకృష్ణ నేత్రాలయం ప్రతినిధులు ఆయన నేత్రాలను (కార్నియా) ను స్వీకరించారు. ఇంటి పెద్ద మరణాన్ని తట్టుకుని తండ్రి మాట ప్రకారం మైరాల కనకరావు,నాగేశ్వరరావు పుట్టెడు దుఃఖాన్ని సైతం లెక్కచేయకుండా తండ్రి కళ్లను నేత్రాలయానికి దానం చేశారు. చక్రరావు నేత్రదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. చక్రరావు యర్రవరం పంచాయితీ వార్డు సభ్యుడుగా 1994 కాలంలో పనిచేశారు. ఆయన కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదాలని వారణపై న్యాయ అవగాహన సదస్సు




ఏలేశ్వరం, **జూలై 30 జనం రిపోర్టర్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ల ఆదేశాల మేరకు, ఏలేశ్వరం మండలం ఎర్రవరం శ్రీ సూర్య జూనియర్ కాలేజీలో డ్రగ్స్, "రోడ్డు ప్రమాదాల నివారణ "పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది .మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో , ప్రత్తిపాడు కోర్టు సివిల్ జడ్జి కాటం భాను, ప్యానెల్ న్యాయవాదులు బుగత శివ,అవసరాల దేవి, బి. మధు, తదితరులు పాల్గొని, మానవ అక్రమ రవాణా మరియు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, మోటారు వాహన చట్టం అమలు, ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ఉపయోగం, లైసెన్స్ లేకుండా జరిగే ప్రయాణాలు, సీట్ బెల్ట్ ఉపయోగం తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రత్యేకించి విద్యార్థులు మోటార్ సైకిల్ ల్లను లైసెన్సు లేకుండా, హెల్మెట్లు లేకుండా నడుపుతున్నారని, వీటివల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని,పోలీసులు కేసులు నమోదు చేస్తే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు తమ వంతు ప్రయత్నం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నూతన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉంటే ఇటువంటి నేరాలకు పాల్పడరని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ప్యానల్ అడ్వకేట్లు బుగత శివ,అవసరాల దేవి , బి. మధు, కరస్పాండెంట్ కె.వివి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ యలమంచిలి శేఖర్, గంటా శ్రీరామ్ ప్రసాద్ , మంతిన వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెండో ర్యాంకు సాధించిన నేహ శ్రీ



ఏలేశ్వరం, **జూలై 30 జనం రిపోర్టర్ :** ఏలేశ్వరం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎస్.నేహ శ్రీ గోదావరి తెలుగు టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించింది. నేహ శ్రీ పడాల చారిటబుల్ ట్రస్ట్ దానా పౌండేషన్,వారధి ప్రాజెక్టు వారి సహాయ సహకారాలతో విద్యను అభ్యసిస్తుంది. గోదావరి తెలుగు టాలెంట్ టెస్ట్ లో రెండో ర్యాంకు సాధించినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. లక్ష్మీ తులసి చేతుల మీదుగా స్నేహశ్రీకు సర్టిఫికెట్,షీల్డ్, మెడల్,నగదు చెక్కును అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం నేహ శ్రీను అభినం దించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తక్షణ సహాయం మూడువేలు వెంటనే ఇవ్వాలని

### - వైసిపి మండల్ నాయకులు పిట్ట రామారావు



వి.ఆర్.పురం, **జూలై 30 జనం రిపోర్టర్ :** మండలం లో అన్ని గ్రామాలలో ఉన్న రేషన్ కార్డు లేని కుటుంబాలకు కూడా తక్షణ సహాయం మూడువేల వెంటనే ఇవ్వాలని చింటరేగుపల్లి సర్పంచ్ పిట్ట రామారావు అన్నారు. మంగళవారం ఆ గ్రామం లో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసలు అయిన బియ్యం , కందిపప్పు, నునె, కిరోసిన్ తో పాటు నగద మూడు వెలు రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వదరదలు వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ముంపు ప్రాంతాల ప్రజను గుర్తించి ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కోటం. జయరాజు,ముత్యాల. మురళి, గూటాల .ముత్యాలరావు ,గూటాల. నవీకుమార్, కోటిపల్లి. దుర్గారావు,కోట్ల.సత్యనారాయణ,ముత్యాల.వెంకన్న, కార్యకర్తలు పాల్గొన్నారు


## దోమలు చిన్నవే కానీ అవి కుడితే పెద్ద ప్రమాదం ఏ.పీ.ఎం.



ఆమదాలవలస.**జూలై 30 జనం రిపోర్టర్ :** దోమలు చిన్నవే కానీ, అవి కుడితే చాలా పెద్ద ప్రమాదం అని వెలుగు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మా రావు తెలిపారు. మంగళవారం స్థానిక దూసి పంచాయతీలో మహిళా సంఘాలకు పరిసరాల పరిశుభ్రత మరియు శానిటేషన్ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులు కేవలం ఆర్థిక అంశాలు కు పరిమితం కాకుండా , మీ జీవనోపాదులను మెరుగుపరుచుకోవడంతోపాటు ,సామాజిక అంశాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. మనం ఉండే ప్రదేశాల్లో మన ఇంటి పరిసరాలతో పాటు మన వీధులను, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నివసించే ప్రదేశాలలో ఎక్కువగా నిలువ నీరు ఉండిపోతే వాటి పై భాగంలో దోమలు గుడ్లు పెట్టి, బాగా వృద్ధి చెందుతాయి. ఈ దోమలు చిన్నవే అయినా, మనుషులకు కుట్టడం ద్వారా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర పెద్ద ప్రాణాంతక వ్యాధులకు గురికావలసి వస్తుందని అవగాహన కల్పించారు. ప్రతీ మహిళా బాధ్యత వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరపైన ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ మామిడి చంద్రరావు , వి.వో.ఏ.లు సువర్ణ, సునీత తో పాటు గ్రామ సంఘం ప్రతినిధులు స్వయం శక్తి సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## క్వారీయింగ్,మైనింగ్ పేరుతో ఇష్టారాజ్యంగా దోపిడీ

### పర్యావరణం విచ్చలవిడిగా నాశనం



ప్రత్తిపాడు, **జూలై 30 జనం రిపోర్టర్ :** నియోజకవర్గ కేంద్రం ప్రతిపాడులో, తహశీల్దార్ కార్యాలయం ముందు సర్వజన సమాజ్ జాతీయ అధ్యక్షుడు ఆర్ఎస్ రత్నాకర్ పలు కుల సంఘాల నాయకులతో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకి పలు కుల సంఘాల నాయకులతో పాటు, దాకారపు కృష్ణ,చంద్రాడ నాగేంద్ర, రాజాల రాజకుమార్ (షాలేం) శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ, కులాలతో కంపు కొట్టి, దోపిడిమయం అయిపోయిన ఈ సమాజాన్ని, తమ వంతుగా ఎంతో కొంత చైతన్యం చేసి అన్ని కులాల, మతాల,వర్గాల ప్రజలకు న్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని ఆయన అన్నారు.అన్ని కులాల, వర్గాల ప్రజలను రాజకీయ వ్యవస్థలో భాగస్వామ్యలను చేయడమే తమ లక్ష్యమని,కులం అనేది ఈ దేశానికి పట్టిన చికిత్స లేని అతిపెద్ద జబ్బు అని వ్యాఖ్యానించారు.ఏ వర్గం ప్రజలకైనా సమస్య వచ్చినా తామెప్పుడూ న్యాయం పక్షమే నిలబడతాం తప్ప కులం పక్షం మద్దతుగా ఉండబోమన్నారు.ముఖ్యంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో క్వారీయింగ్,మైనింగ్ పేరుతో ఇష్టారాజ్యంగా దోపిడీ చేయడంతో పాటు, పర్యావరణాన్ని విచ్చలవిడిగా నాశనం చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మైనింగ్ తవ్వకాలకు మేము వ్యతిరేకం కాదని,చట్టపరంగా తవ్వకాలు జరగని ఎడల, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.కొంతమంది అనుకున్నట్లు నా దగ్గర కోట్ల రూపాయలు లేవని,కనీసం నాకు సొంత ఇల్లు కూడా లేదని వాపోయారు.తమ కుల నాయకులే నాపై అసత్య ప్రచారాలు చేసారని మండిపడ్డారు.ఏ ప్రభుత్వం తప్పు చేసినా, ప్రజా సమస్యలపై ముందుండి పోరాడతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు కాతేటి అరుణ్ కుమార్, అనసూరి సతీష్,గొల్లపల్లి సూరిబాబు,దారా నూకరాజు,కూసి కొండబాబు,యాళ్ళ ఏసు,గుర్రాజు,వరదాసు వెంకటేష్,గోనుపాటి రాజు,ఇంటి వీర్రాజు,కొప్పుల ప్రేమబాబు,రాజాల రాజ్ కుమార్,దాకారపు కృష్ణ,చంద్రాడ నాగేంద్ర,ముదదా యేసు,అంబటి గణేష్,బొమ్మల సాయి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణమాఫీ పై రైతులు ఎలాంటి అపోహలకు తావు ఇవ్వద్దు..!!

### వికారాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్..!!



వికారాబాద్ జిల్లా. **జూలై 30 జనం రిపోర్టర్ :** వికారాబాద్ మంగళవారం రైతు నేస్తం పథకం ద్వారా రెండవ విడత రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాన్ని రైతులు, పిఎసిఎస్ చైర్మన్లు, వ్యవసాయ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆన్ లైన్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, రైతులకు ఎలాంటి సందేహం ఉండకూడదు అన్నారు. ప్రభుత్వం నిర్ణయం మేరకు అర్హులైన లబ్ధిదారులకు రుణమాఫీ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల రుణమాఫీ చేయడంలో భాగంగా మొదటి విడతలో వికారాబాద్ జిల్లాలో 46633 మంది లబ్ధిదారులకు 256.26 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. రెండవ విడత రుణ మాఫీలో భాగంగా జిల్లాలో 26438 మంది లబ్ధిదారులకు 262.64 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రుణ మాఫీ అయిన రైతులు కొత్తగా రుణాలు పొందే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి పంటలు పండించుకుంటూ వృద్ధిలోకి రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. రైతుల దయవల్లే ప్రజలకు ఎన్నో అవసరాలు తీరుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు రైతుల సమస్యలను తెలుసుకొని నివృత్తి చేసేందుకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులకు రుణమాఫీ చెక్కులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.






వికారాబాద్ జిల్లాకు రైతు రుణమాఫీ
కింద 262.64 కోట్ల నిధులు విడుదల..!!



వికారాబాద్ జిల్లాలో రైతు నేస్తంలో భాగంగా రెండవ విడత పంట రుణ మాఫీ కింద లక్షా 50 వేల లోపు ఉన్న రుణాలకు గాను 262.64 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది. రెండవ విడతలో జిల్లా వ్యాప్తంగా 26438 రైతు కుటుంబాలు లబ్ధి పొందాయి. జిల్లాలోని వికారాబాద్ నియోజక వర్గంలో 7442 మంది లబ్ధిదారులకు 74.95 కోట్లు, తాండూర్ నియోజక వర్గంలో 5376 మంది రైతులకు 52.93 కోట్లు, పరిగి నియోజక వర్గంలో 6166 మంది రైతులకు 62.06 కోట్లు, కొడంగల్ నియోజక వర్గంలోని కొడంగల్ , బొమ్మరస్ పేట్ , దౌల్తాబాద్ మండలాలకు సంబంధించి 6057 మంది రైతులకు 61 కోట్ల రుణ మాఫీతో పాటు చేవెళ్ల నియోజకవర్గం లోని నవాబ్ పేట మండలంలోని 1397 మంది లబ్ధిదారులకు 11.7 కోట్ల రుణ మాఫీ చేయడం జరిగింది. రుణ మాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, జిల్లా సహకార అధికారి ఈశ్వరయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, పిఎసిఎస్ ఛైర్మెన్ లు సత్యనారాయణ, లక్ష్మా రెడ్డి, మొగులయ్య, సంతోష్ రెడ్డి, జయకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## జనగామ లో కూలిన వంతెనను నిర్మించండి....

### -పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చి ఇబ్బందులను తొలగించండి.....

### -సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్.....



రామగుండం **జూలై 30 జనం రిపోర్టర్ :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ. డివిజన్ జనగామ లోని శివాలయం రోడ్డు నుంచి గోదావరి నది వరకు ఉన్న వంతెన గత రెండు సంవత్సరాల క్రితం బారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం వల్ల కూలిపోయిందని, దానిని వెంటనే పునర్నిర్మాణం చేపట్టి రైతులు, ప్రజల ఇబ్బందులను తొలగించాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వ అధికారులను కోరారు. వంతెన కూలిన తరువాత అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ పెద్దలు వచ్చి సందర్శించి పునర్నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని , కానీ ఇంత వరకు దాని ఊసే లేదని ఆయన పేర్కొన్నారు. దీని వల్ల ఆ దారి వెంట గోదావరి నది ఒడ్డున ఉన్న వందల ఎకరాల వ్యవసాయ భూములకు తమ వ్యవసాయ పనుల కోసం వెళ్ళే రైతులు, పనుల కోసం వెళ్ళే రైతు కూలీలు, గ్రామం లో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు వెళ్ళె ప్రజలు కూలిన వంతెన వద్ద ఉన్న బురదలో వెళ్ళెందుకు అనేక అవస్తలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గత పాలకులు వంతెనకు నిధులు మంజూరైనాయని, నిర్మాణపు పనులు చేపట్టడం జరుగుతుందని ప్రకటన చేసినా వంతెన నిర్మాణం కాలేదని, మంజూరు ఐన నిధులు ఏమైనాయో, ఎటు వెళ్ళాయో ప్రజలు అనుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇంత వరకు వంతెన నిర్మాణం లో ఎలాంటి పురోగతి లేదని ఆయన అన్నారు. గత కొన్ని నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల ముందు గెలిచిన తరువాత ఇట్టి వంతెనను పునర్నిర్మాణం చేపడతామని గ్రామ ప్రజలకు, రైతులకు హామీ ఇవ్వడం జరిగిందని, కొత్త ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడిచినందున, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి, ఇచ్చిన హామీ మేరకు వంతెన నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజలకు, రైతులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## ఎన్డీఏ కూటమి నాయకులు వలనే వరద బాధితులకు ఆర్థిక సహాయం అందింది జనసేన మండల అధ్యక్షులు ఆదినారాయణ గణేశుల



వెలేరుపాడు **జూలై 30 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం వరద బాధితులు గుమ్మడిపల్లి ప్రాజెక్టు తెగిన దగ్గర నుండీ, గోదావరి వరదల వరకూ కూడా ప్రతీ కార్యక్రమం కూడా కూటమి ప్రభుత్వం వలన బాధితులు అందరికీ సహాయం అందింది. ఈ ఖర్చు అంతా కూడా చంద్ర బాబు నాయుడు డిప్యూటీ పవన్ కళ్యాణ్ , పుట్టా మహేష్ చిర్రి బాలరాజు ద్వారా నే జరిగింది. మంత్రులు ఎమ్మెల్యేలు వచ్చినప్పుడు కూడా కలెక్టర్ అధికారులకు చూచనలు చేస్తూ ఏ ఒక్క బాధితుడు కూడా సహాయం అందలేదు అని అనకూడదు అని, కార్డు లేని కుటుంబాలకు కూడా అన్నీ అందించాలని చెప్పడం జరిగింది. మాకు కార్డు లేని వారి లిస్ట్ తయారు చెయ్యండి, ఎమ్మెల్యే తో కలెక్టర్ కి నేను చెప్పిస్తా అని ఎమ్మెల్యే ద్వారా కలెక్టర్ కి చెప్పడం జరిగింది. ఇక్కడ ఏది జరిగిన అది ఎన్డీఏ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశను సారమే జరిగింది. ఎమ్మెల్యే బాలరాజు కూడా అసెంబ్లీ లో పెద్దవాగు ప్రాజెక్టు గురించి, నిర్వాసితుల గురించి, ప్రస్తావించడం జరిగింది. అలాగే ఎంపీ పుట్టా మహేష్ కూడా సమయం వచ్చినప్పుడల్లా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల గురించి ప్రస్తావించడం జరుగుతుంది. ఏది ఏమైనా ఈ కూటమి ప్రభుత్వం వలన మోడీ, బాబు, పవన్ కళ్యాణ్ వలన రాబోవు 2, 3సం ల కాలంలో పోలవరం నిర్వాసితుల సమస్యలు తీరబోతున్నాయి. పైన కూటమి శాసనం చేస్తే క్రింద అధికారులు అమలుపరుస్తు ఉంటారు. మంచి జరిగినా, చెడు జరిగినా కూటమి కే వర్తిస్తుంది.మీ ఆదినారాయణ గణేశుల.

## నందలూరు రైల్వే అభివృద్ధికి సహకరించండి



నందలూరు, **జూలై 30 జనం రిపోర్టర్ :** నందలూరు రైల్వే కేంద్రంలోని సమస్యలను పరిష్కారానికి కృషి, పూర్వ వైభవం కోసం అందరూ సహకరించాలని కన్సల్టేటివ్ కమిటీ మెంబర్స్ కోరారు. మంగళవారం రైల్వే స్టేషన్లో రైల్వే స్టేషన్ మేనేజర్ కమలాకర్, రైల్వే కమెర్షియల్ ఇన్స్పెక్టర్ అమర్నాథ్ ఆధ్వర్యంలో స్టేషన్ కంసల్టేటివ్ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో నందలూరు రైల్వే కి సంబందించిన సమస్యలు, కల్పించాల్సిన సదుపాయాల గురించి చర్చ జరిగింది. ముక్యంగా నందలూరు లో రైళ్ల నిలుపుదల,రైళ్లకు నీళ్ళు నింపడం,రైల్వే ఫంక్షన్ హాళ్ళో సదుపాయాల ఆధునీకరణ నిర్మాణంలో ఉన్న రైల్వే అండర్ పాస్ ని త్వరితగతిన పూర్తి చేయడం, ప్రయాణికులకు వెయిటింగ్ రూమ్ లాంటివి తప్పనిసరిగా కావాలని కమిటీ మెంబర్స్ డిమాండ్ చేశారు. ప్రయాణికుల సంఖ్య పెరగడానికి రైల్వే ప్రయాణ ప్రాముఖ్యతను స్థానిక ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ప్రయాణికుల సంఖ్యను పెంపొందిస్తామని కమిటీ మెంబెర్స్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కమిటీ మెంబర్స్ డా. అరిగె రాంప్రసాద్ ,సమ్మెట శివప్రసాద్,ముంగి సుబ్బారాయుడు,మురళి, రైల్వే ఆర్ పి ఎఫ్ ఏ ఎస్ ఐ రవి బాబు హాజరయ్యారు.

## పెద్దపూర్ పాఠశాలలో మరణించిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### -వారి కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలి

### -జేడి.సుమన్ అధ్యక్షులు జనహితం స్వచ్ఛంద సంస్థ.





ఇబ్రహీంపట్నం, **జూలై 30 జనం రిపోర్టర్ :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దపూర్ పాఠశాలలో ఇటీవల చనిపోయిన విద్యార్థి రాజారపు ఘనదీత్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, వారి కుటుంబానికి వెంటనే 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు జనహితం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జె.డి సుమన్ తెలిపారు. గురుకులంలో సీటు వచ్చింది అంటే తమ కొడుకు ప్రయోజకుడు అవుతాడని ఎన్నో ఆశలతో కలలు కన్న తల్లిదండ్రులకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుండి చురుగ్గా ఉంటూ,చదువులో రాణిస్తున్న కొడుకు ఆకస్మాత్తుగా చనిపోవడం చూసి తల్లితండ్రులు తట్టుకోలేక పోతున్నారనీ ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందని, ఆ కుటుంబానికి భరోసాగా ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతున్నట్లు తెలిపారు.

## సిడిపిఓ స్వరూప రాణి అధ్యక్షతన సెక్టర్ లెవెల్ అంగన్వాడి టీచర్స్ కు ఆయాలకు, సెక్టర్ లెవెల్ అంగన్వాడి టీచర్స్, ఆయాలు శాలువాలతో, చీరలతో ఘనంగా సన్మానం....



రామగుండం **జూలై 30 జనం రిపోర్టర్ :** పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని మురుమూరు మోడల్ అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ స్వరూప రాణి అధ్యక్షతన పదవీ విరమణ పొందిన సెక్టర్ లెవెల్ అంగన్వాడి టీచర్స్ కు ఆయాలకు సెక్టర్ లెవెల్ అంగన్వాడి టీచర్స్, ఆయాలు శాలువాలతో, చీరలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా పిడి, అంతర్గాం మండల స్పెషల్ ఆఫీసర్ రఫూఖాన్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల నుండి అంగన్వాడి కేంద్రంలో పనిచేసి నటువంటి టీచర్స్, ఆయాలు ఈరోజుతో పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, వారు మా మధ్య నుండి నుండి వెళ్లిపోవడం చాలా బాధాకరంగా ఉంది అని అయినప్పటికీ కూడా ఏ ప్రభుత్వ అధికారికైనా పదవి విరమణ అనేది తప్పదని, దానిలో భాగంగానే సూపర్వైజర్ లకు వెండి కుంకుమ భరణీలు సుమారు 10, చీరలు, శాలువాలతో అంగన్వాడీ టీచర్ పెండ్యాల విమల తమ సొంత ఖర్చులతో ఘనంగా సన్మానించారు. పదవి విరమణ పొందిన టీచర్లకు, ఆయాలకు చీరలు పెట్టి, శాలువలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలపడం జరిగిందన్నారు. అలాగే టీచర్ కు 2 లక్షల రూపాయలు, ఆయాకు లక్ష రూపాయలు ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పిడి అంతర్గాం మండల స్పెషల్ ఆఫీసర్ రాఫూ ఖాన్, సూపర్వైజర్ అంజలి, విష్ణు ప్రియ, పుష్పలత, పుష్పలత, గ్రామ కార్యదర్శి కమల, కారోబార్ విద్యాకర్, సెక్టర్ లెవెల్ అంగన్వాడి టీచర్స్, ఆయాలు, కమిటీ సభ్యులు, తల్లులు, పిల్లలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశంలోని ఎన్టీపీసీ లలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు ఇవ్వాలి....

### టి శ్రీనివాస్ ఐఎఫ్టీయు జాతీయ ప్రధాన కార్యదర్శి.....



రామగుండం **జూలై 30 జనం రిపోర్టర్ :** మంగళవారం ఎన్టిపిసి, ఐ ఎఫ్టీయు కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ. దేశంలో విద్యుత్ డిమాండ్ ఉందని దేశంలో ఉన్నటువంటి 24 ఎన్టీపీసీ లలో ప్రధానంగా పేర్మినెంట్ కార్మికులు పని చేసేవాళ్లు ఇవాళ పెర్మనెంట్ కార్మికుల స్థానంలో 95% మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, కేవలం ఐదు శాతం మాత్రమే పర్మనెంట్ కార్మికులు పని చేస్తున్నారని భవిష్యత్తులో ఎన్టిపిసి రంగాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి, షేర్లు అమ్మడానికి బహిరంగ మార్కెట్లో సిద్ధంగా ఉందన్నారు. ఎన్టిపిసి లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జీవోలు ఏదైతే వేతనాలు ఉన్నాయో ఆ వేతనాలు కానీ, స్థానికంగా వచ్చే అలవెన్సులు కానీ ,ఏ విధంగా చూసినా కార్మికులకు సరిపోవుటలేదు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేవు అందుకని ఐఎఫ్టీ యు జాతీయ కమిటీ ఎన్టీపీసీ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధించినటువంటి వేతనాలు పెంచడానికి ముందుకు రావాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలనీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇచ్చే పరిస్థితి లేదని, ఎన్టిపిసి విద్యుత్ రంగం ఒక కీలక పరిశ్రమగా ఉంది. గనుక కోల్ ఇండియా తరహా హై పవర్ కమిటీ వేతనాలు ఇచ్చే విధంగా,దేశంలోని ఎన్టిపిసి ఒక కీలక రంగ పరిశ్రమ కాబట్టి దేశవ్యాప్తంగా పెర్మనెంట్ కార్మికులకు అగ్రిమెంట్లు జరిగే సందర్భంలో కాంట్రాక్టు కార్మికులకు కూడా కొలిండియా తరహా హై పవర్ కమిటీ వేతనాలు నిర్ణయించాల్సిన అవసరం ఉందని అన్నారు. హై పవర్ కంటి వేతనాల కోసం ఎన్టిపిసి కూడా దేశవ్యాప్తంగా దానికి ఒక కమిటీ వేసి వేతనాలు నిర్ణయించాలని, ఐఎఫ్టీయు జాతీయ కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. భవిష్యత్తులో కార్మికవర్గం జాతీయ స్థాయిలో వేతనాల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని, అందుకోసం జరిగే ఉద్యమాలలో పోరాటాలలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, నాయకులు బి బుచ్చయ్య, ఆర్ రాయ మల్లు, పెరిక వెంకటస్వామి, ఓ సుధాకర్, డి నరసయ్య, రాజేశం, వెంకటేష్, శంకర్, నరసింగరావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పెదవాగు ప్రాజెక్ట్ వరద బాధితులను పరామర్శించిన జిల్లా బీజేపీ నాయకులులి



వేలేరుపాడు **జూలై 30 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా వేలేరుపాడుబీమండలం లో గత కొద్ది రోజుల క్రితం పెద్దవాగు ప్రాజెక్ట్ వరద వలన సర్వం కోల్పోయిన కమ్మరిగూడెం, మేడిపల్లి గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు బొల్లిన నిర్మలకిశోర్ ఏలూరు జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, పార్లమెంట్ ఇంచార్జి కే కృష్ణ ప్రసాద్. జిల్లా సెక్రటరీ జట్లా రాంబాబు. చత్రతి ప్రసాద్ జిల్లా అధికార ప్రతినిధి చాత్రతి యుగంధర్ జనరల్ సెక్రటరీ కట్ట సత్యనారాయణ, మొదేపల్లి నాగు ప్రసాద్ కాంచన మాల.నియోజకవర్గంనాయకులు మండలం అధ్యక్షులు పర్యటించారు.కమ్మరిగూడెం గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందుతున్నాయా లేదా అని అడగడం జరిగింది. ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందజేస్తున్నారు అని గ్రామస్తులు తెలిపారు .అదేవిధంగా గ్రామస్తులు అందరు మేము ప్రతి సంవత్సరం వరదల సమ యంలో భయంగా బ్రతకాల్సి వస్తుంది మమ్మల్ని మెట్ట ప్రాంతాల్లో తరలించి గృహాలు నిర్మిస్తే అక్కడే ఉంటామని తెలిపారు.దీనికి స్పందించిన నాయకులు కేంద్ర బీజేపీ నాయకుల దృష్టికి తీసుకు వెళ్తామని తప్పకుండా మీ హామీ నెరవేరుస్తమని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అయిన బీజేపీ మండల అధ్యక్షులు ములకలపల్లి నరసింహారావు,బీజేపీ ప్రధాన కార్యదర్శి సారే బాబ్జీ, జనరల్ సెక్రటరీ బాలకృష్ణ జనసేన మండల అధ్యక్షులు ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శులు క్రాంతి,సుధాకర్,మోహన్,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




# ఢిల్లీలో జగన్‌కు దారుణ అవమానం..



ఢిల్లీ: ఢిల్లీలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దారుణ అవమానం జరిగింది. ఏపీలో హింస చెలరేగుతుందంటూ ఢిల్లీలో.. జగన్ మొక్కుబడి ధర్నా చేసి మమ అనిపించారు. ఆ తరువాత ప్రధాని మోదీ సహా ఇతర కేంద్ర మంత్రులను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరారు. కానీ ఒక్కరు కూడా ఇవ్వలేదు. అంతా నిరాకరించారు. దీంతో చేసేదేమీ లేక.. ఎవరినీ కలవకుండా జగన్ విజయవాడ బాట పట్టారు. పోనీ దీక్షలో ఏమైనా సాధించారా? అంటే అది కూడా లేదు. కనీసం జాతీయ పార్టీ నేతల మద్దతును కూడా కూడగట్టలేకపోయారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అపాయింట్‌మెంట్ కోసం యత్నించి నిరాశ చెందారు. అంతకు ముందు జగన్ మాట్లాడుతూ.. మోదీ సహా అందరి అపాయింట్‌మెంట్‌లు అడిగామని.. రెండు రోజులు ఢిల్లీ లోనే ఉండి కలుస్తానని జగన్ చెప్పారు. రెండు రోజులు వేచి చూసినా కూడా ఏ ఒక్కరి అపాయింట్‌మెంట్ దొరక్క పోవడంతో జగన్ నిరాశతో వెనుదిరిగారు. వాస్తవానికి ఐదేళ్ల పాటు ఏపీలో జగన్ అరాచక పాలన కొనసాగించారు. ఇప్పుడు కనీసం ఆరు వారాలు తిరగకముందే 'ఏపీలో హింసాకాండ' అంటూ ఢిల్లీ వీధుల్లో ధర్నాకు దిగారు. ఆరు వారాలకే ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలట. నవ్విపోదురుగాక.. పైగా తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతీకార చర్యలను ప్రోత్సహించలేదని.. ఇప్పుడు దాడులు, దౌర్జన్యాలతో ఏపీలో భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఏపీలో లోకేశ్ రెడ్ బుక్ పాలన కొనసాగుతోందంటూ ఢిల్లీలో జగన్ నానా రచ్చ చేశారు. బీభత్సమైన జన సందోహం నడుమ ధర్నా చేయాలని వెళ్లారు. తీరా అక్కడి సీన్ చూస్తే తిప్పి కొడితే 200 మంది కూడా లేరు. ఇక ఆ 200 మందిలోనూ.. సగం మంది పోలీసులు, మీడియా ప్రతినిధులే కావడం గమనార్హం. అది చూసిన జగన్‌కు చిర్రెత్తుకొచ్చింది. నిర్వాహకులపై మండి పడ్డారు. పైగా అక్కడి సీన్ చూసి వైసీపీ నేతలు, ప్రజా ప్రతినిధులే అవాక్కయ్యారట. ఇక అంతటితో జగన్‌కు తలనొప్పి తగ్గిందా? అంటే ఆ తర్వాత కూడా కొనసాగింది. ఆయన మీడియాతో మాట్లాడుతుండగా... మైకు సరిగా పనిచేయలేదు. దీంతో ఆయనకు కోపం బీభత్సంగా వచ్చి ఉంటుంది. ఇక ఆ తర్వాత... మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యవహరించిన తీరు సైతం పార్టీ నేతలకు మింగుడు పడలేదు. 'ఎవరూ స్టేజీ మీదికి రావొద్దు' అని అంబటి చెప్పడంతో కీలక నాయకులూ కొంత అసహనంతో దూరంగా వెళ్లిపోయారు. ఇక జగన్ కలుగజేసుకుని పరిస్థితిని సరి చేశారు. వేదికపై వసతులు, ఏర్పాట్ల తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమమంతా సమన్వయం లేకుండా సాగిందంటూ పార్టీ నేతలు సైతం పెదవి విరిచిన పరిస్థితి.

# బిఎస్‌నలు భారీ ఢీల్.. కు భారీ దెబ్బ..
# ఇక తక్కువ ధరకే రీఛార్జ్..




టెలికం రంగంపై ఇప్పుడు విపరీతమైన చర్చ సాగుతోంది. ఒకప్పుడు అతి తక్కువ ధరకే అత్యధిక స్పీడ్ డేటా అందించిన మొబైల్ సంస్థలు జూలై 3 నుంచి రీఛార్జ్ ధరలు పెంచేశాయి. 28 రోజుల పాటు రీఛార్జ్ ను రూ.299 చెల్లిస్తే రోజుకు 1 జీబీ డేటాను అందించి అపరిమిత కాల్స్ అందిస్తున్నాయి. ఇది అందకుముందు రూ.239 మాత్రమే ఉండేది. ఎయిర్ టెల్ కోసం రూ. 209 చెల్లిస్తే 28 రోజుల పాటు ప్రతి రోజూ 1 జీబీ డేటాతో పాటు అపరిమిత కాల్స్ ఇచ్చేవారు. కానీ ఇప్పుడీ ప్లాన్ ను రూ. 249కి పెంచారు. మొత్తంగా రీఛార్జ్ ధరలు 12 నుంచి 25 శాతం పెంచినట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో చాలా మంది వినియోగదారులు ప్రత్యామ్నాయ సర్వీసుల కోసం ఎదురుచూశారు. ఇదే సమయంలో అపన్న హస్తంలా దొరికింది. దీంతో వెంటనే జియో, ఎయిర్ టెల్ సబ్ స్క్రైబర్లు కు మారిపోతున్నారు. ఇటీవల తేలిన లెక్క ప్రకారం కొత్తగా 3 లక్షలకు పైగా ను సబ్ స్క్రైబర్ అయ్యారు. మరో 25 లక్షలకు పైగా దరఖాస్తు చేసుకున్నారు. రాను రాను ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ప్రస్తుతం లో కొన్ని లోపాలు ఉన్నాయి. అంతేకాకుండా ఈ సబ్ స్క్రైబర్లు తాత్కాలికమేనని, కొన్ని రోజుల తరువాత తిరిగి పాత సర్వీసుకు వస్తారని అంటున్నారు. అయితే ఉండే సమస్య ఏవి? ఆ తరువాత ఈ కంపెనీ ఏ నిర్ణయం తీసుకోబోతుంది? ఒకప్పుడు ఎయిర్ టెస్ సిమ్ ల కోసం క్యూ కట్టేవారు.. ఆ తరువాత జియో సిమ్ ల ఎగబడ్డారు. ఇప్పుడు కు పోర్ట్ పెట్టుకుంటున్నారు. ఇలా మారిన వారిలో జియో, ఎయిర్ టెల్ నుంచే ఎక్కువగా ఉన్నారు. రీఛార్జ్ ధలు పెంచడంతో బీఎస్ ఎన్ ఎల్ కోరుకుంటున్నారు. ప్రస్తుతం లో నెల పాటు 1 జీబీ డేటాతో కేవలం రూ.108 మాత్రమే చార్జ్ చేస్తుంది. ఇది మిగతా వాటితో పోల్చుకుంటే చాలా తక్కువ. అయితే లో ప్రస్తుతం 3 జీ సేవలు మాత్రమే ఉన్నాయి. దీంతో నెట్ స్లో అవుతుంది. ఇప్పటి వరకు 5 జీ వాడిన వారు 3 జీ స్పీడుతో సమస్యలు ఎదుర్కొంటారు. ఈ నేపథ్యంలో కొందరు లో ఉండే సమస్యల గురించి ప్రస్తావించారు. దీంతో కంపెనీ 4జీ, 5 జీ కోసం తేజస్ నెట్ వర్క్, ఐటీఐ లిమిటెడ్ కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం విలువ రూ.19 వేల కోట్లు. ఇందులో రూ.15 వేల కోట్లో షేర్ తేజజ్ నెట్ వర్క్ ది . అంతేకాకుండా ఈ తేజస్ నెట్ వర్క్ ఎవరిదో కాదు. పరోక్షంగా రతన్ టాటా కంపెనీది. ఇందులో భాగంగా టాటా కంపెనీ 4జీ, 5జీ తీసుకు రావడానికి ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించింది. దీంతో నుంచి 4జీ, 5జీ సేవలు అందుబాటులోకి వస్తే జియో, ఎయిర్ టెల్ నుంచి భారీగా మారిపోయే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే అనగానే చాలా మంది ఉండే అభిప్రాయం నెట్ వర్క్ సమస్య ఉంటుందని. కానీ ఇప్పుడు కొత్తగా నెట్ వర్క్ టవర్లు వేసేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో మారుమూల గ్రామాల్లోకి సైతం కొత్తగా టవర్లు ఏర్పడితే నుంచి తక్కువ ధరకే 4జీ, 5జీ డేటాను పొందే అవకాశం ఉంటుంది.

# నిరుద్యోగులకు రేవంత్ గుడ్ న్యూస్..
# మరో 30 వేల పోస్టుల భర్తీ

హైదరాబాద్: తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ లో భర్తీ అయిన 483 మంది ఫైర్‌మెన్ అభ్యర్థులకు ఇవాళ శిక్షణ పూర్తి అయిన విషయం తెలిసిందే. తెలంగాణ విపత్తు నిర్వహణ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వీరంతా నాలుగు నెలలుగా తీసుకుంటున్న శిక్షణ నేటితో పూర్తయింది. ఈ క్రమంలోనే ఇవాళ ఫైర్ మెన్ అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెల నిండా సంతోషిస్తున్నారన్నారు. ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశామన్నారు. సమాజాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చిన మీ అందరినీ అభినందిస్తున్నానని రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళుతోందన్నారు. అందులో భాగంగానే విద్య వ్యవసాయా నికి బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విద్య, వైద్యానికి బడ్జెట్ లో ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కు మొదటి తారీఖు జీతం అందించి ఉద్యోగులకు ప్రభుత్వం పై విశ్వాసం కల్పించామని రేవంత్ తెలిపారు. 90 రోజుల్లో మరో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60 వేలకు పైగా ఉద్యోగాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఒక సూచన చేశారు. వారికి ఏవైనా సమస్యలు ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలకు విన్నవించాలని రేవంత్ తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు మీ రేవంతన్నగా మీకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# మహిళల ఆసియాకప్-2024 ఫైనల్‌లోకి భారత్..

మహిళల ఆసియా కప్ 2024లో భారత జట్టు ఫైనల్‌కు దూసుకువెళ్లింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఈ టోర్నీలో అడుగుపెట్టిన భారత్ దుంబుల్లా వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో 10 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన స్వల్ప లక్ష్యాన్ని 11 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా ఛేదించింది. భారత బ్యాటర్లలో స్మృతి మంధాన (55 నాటౌట్‌బీ 39 బంతుల్లో 9 ఫోర్లు, 1సిక్స్) హాఫ్ సెంచరీ బాదగా.. షెఫాలీ వర్మ (26 నాటౌట్‌బీ 28 బంతుల్లో 2 ఫోర్లు) రాణించింది. స్వల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఓపెనర్లు స్మృతి మంధాన, షెఫాలీ వర్మలు తొలి బంతి నుంచే దూకుడుగా ఆడారు. బంగ్లాదేశ్ బౌలర్లపై ఎదురుదాటికి దిగారు. ముఖ్యంగా స్మృతి మంధాన తనదైన శైలిలో ఆఫ్‌సైడ్ చూడ చక్కని షాట్లతో అలరించింది. మరోవైపు షఫాలీ సైతం ధాటిగానే ఆడడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. వీరిద్దరి ధాటికి పవర్ ప్లేలో భారత్ వికెట్ నష్టపోకుండా 46 పరుగులు చేసింది. అనంతరం మంధాన మరింత జోరు పెంచింది. కేవలం 38 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించింది.

శ్రీలంకతో టీ20 సిరీస్‌కు ముందు భారత్‌కు షాక్..

విజృంభించిన భారత బౌలర్లు..

అంతక ముందు తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 80 పరుగులు మాత్రమే చేసింది. బంగ్లా బ్యాటర్లలో కెప్టెన్ నిగర్ సుల్తానా (32), షోర్నా అక్టర్ (19 నాటౌట్)లు మాత్రమే రెండు అంకెల స్కోరు చేశారు. మిగిలిన వారు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. భారత బౌలర్లలో రేణుకా సింగ్, రాధా యాదవ్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. పూజా వస్త్రాకర్, దీప్తి శర్మలు చెరో వికెట్ పడగొట్టారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్‌కు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. ముఖ్యంగా పేసర్ రేణుకా సింగ్ ఆదిలోనే బంగ్లాను కోలుకోలేని దెబ్బ తీసింది. తన వరుస ఓవర్లలో వికెట్లు పడగొట్టింది. తొలి ఓవర్‌లో దిలారా అక్టర్ (6) ను ఔట్ చేసిన రేణుకా.. తన రెండో ఓవర్‌లో ఇష్మా తంజిమ్ (8), మూడో ఓవర్‌లో ముర్షిదా ఖాతున్ (4) లను ఔట్ చేసింది.

# 71,321 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకం

న్యూఢిల్లీ : నిరుద్యోగులకు శుభవార్త..పదో తరగతి, ఇంటర్మీడియట్, గ్రాడ్యుయేషన్, ఇంజినీరింగ్ తదితర చదువులు పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారి కోసం పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉద్యోగ నోటిఫికేషన్‌లను విడుదల చేశాయి.

**ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి**


స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్-2024 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలకు చెందిన గ్రూప్-బి, గ్రూప్-సి విభాగాల్లో 17,727 పోస్టులను భర్తీ చేస్తారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఈ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఏదైనా డిగ్రీ అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే టైర్-1, టైర్-2 పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులను ఎంపిక చేస్తారు. మరింత సమాచారం కోసం ని సందర్శించండి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ 2026 సంవత్సరానికి కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ -14 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ బ్యాంకుల్లో మొత్తం 6128 క్లర్క్




పోస్టులు భర్తీ అయ్యాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కంప్యూటర్ పరిజ్ఞానంతోపాటు ఏదైనా డిగ్రీ కలిగి ఉండాలి. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 1 నుండి జూలై 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించండి. భారత తపాలా శాఖ గరిష్ట సంఖ్యలో ఉద్యోగ నోటిఫికేషన్‌లను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా దేశవ్యాప్తంగా మొత్తం 44,228 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్-1,355, తెలంగాణ-981 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు రాత పరీక్ష లేదు. 10వ తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా మాత్రమే అభ్యర్థులను ఎంపిక చేస్తారు. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించండి. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కేంద్ర మంత్రిత్వ శాఖలకు సంబంధించిన విభాగాల్లోని కార్యాలయాల్లో మల్టీ-టాస్కింగ్ స్టాఫ్ మరియు హవల్దార్ పోస్టుల భర్తీకి 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 8,326 పోస్టులను భర్తీ చేయనున్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు కూడా ఈ ఉద్యోగాలకు అర్హులు. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించండి.

# రాష్ట్రాల్లో కరువుతీరా వర్షాలు కురుస్తున్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో కరువుతీరా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో అయితే ఒకదాని తరువాత ఒక అల్పపీడనం ఏర్పడుతూనే ఉంది. దీంతో ఇప్పట్లో ముసురు ఆగదు.. వర్షాలు తగ్గవు అనేలా పరిస్థితి కనిపిస్తోంది.. తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చెబుతోంది. బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందనే హెచ్చరికలు జారీ చేసింది. ఏపీలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. శుక్రవారం మన్యం, అల్లూరి, ఏలూరు జిల్లాల్లోని అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కాగా.. నాలుగు రోజులుగా ముసురు ఏకధాటిగా పడుతుండటంతో రెండు రాష్ట్రాల్లోనూ వాగులు,




వంకలు పొంగి చెరువులు నిండాయి. బ్యారేజీల్లోకి వరద పోటెత్తుతోంది. భద్రాచలం దగ్గర గోదావరి వరద ప్రవాహం 48 అడుగులకు చేరింది. దీంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ వరద పోటు మరింత పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. దిగువ పోలవరానికి 11 లక్షల 31వేల క్యూసెక్కుల వరద వెళ్తోంది.

దేశవ్యాప్తంగా భారీ వర్షాలు

తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ముంబైలో అయితే కుంభవృష్టి కురుస్తోంది. భారీ వర్షాలకు ముంబై నగరం స్తంభించిపోయింది. వాతావరణ శాఖ ముంబై, పూనేకి ఇప్పటికే రెడ్ అలర్ట్ జారీ చేసింది. అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఇక దక్షిణ కర్నాటక, కోస్తా కర్నాటకకు భారీ వర్ష సూచన చేశారు. కేరళలోని కొట్టాయం జిల్లాలో కూడా భారీ వర్షాలు పడుతున్నాయి. చెన్నై సహా తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురవనున్నాయి. కొంకణ్-గోవా, గుజరాత్, ఒడిశాలో 12 సెంటీమీటర్లకు మించి అతి భారీ వర్షాలు పడే అవకాశం కనిపిస్తోంది. పంజాబ్, రాజస్తాన్, హర్యానా, మధ్యప్రదేశ్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోనూ భారీ వర్షాలు పడుతున్నాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో బలమైన తుపాను ఉంటుందని అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.

# కేసీఆర్, కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

హైదరాబాద్: కమీషన్లకు కక్కుర్తిపడి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిలిపేశారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80వేల కోట్లకు పెంచారు. కాగ్ లెక్కల ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.1.47లక్షల కోట్లు కావాలి. కాళేశ్వరం ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువ. ప్రాజెక్టులోని అన్ని పంపులను పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు అవుతుంది. ప్రాజెక్టు పూర్తయి అన్ని మోటార్లు రన్ చేస్తే ఈ వ్యయం ఇంకా పెరిగే అవకాశముంది. ఈ ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో రుణాలు తీసుకున్నారు. ఏడాదికి కాళేశ్వరంపై రూ.15వేలకోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. దాదాపు రూ.94 వేల కోట్లు ఖర్చు చేస్తే కాళేశ్వరం కింద కేవలం 93 వేల ఎకరాలు మాత్రమే కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చింది.

ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండ్రోజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం..

మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని భారాస ఆరోపిస్తోంది. మేడిగడ్డ మొదలుపెట్టినప్పుడు, కూలినప్పుడు కూడా భారాస ప్రభుత్వమే అధికారంలో ఉంది. మేడిగడ్డలో పిల్లర్లు 6 అడుగులు లోపలికి కుంగాయి. నాసిరకంగా నిర్మించడం వల్లే బ్యారేజీ కుగిందని



ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. ఎన్డీఎస్ఏ నివేదికపైనా భారాస ఆరోపణలు చేస్తోంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. అక్టోబరు 21న బ్యారేజీ కుగింది.. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబరులో. మేడిగడ్డ వద్ద ఎవరో బాంబులు పెట్టినట్టు ఎఫ్ఐఆర్ కూడా ఫైల్ చేశారు. బ్యారేజీ కుంగినా కేసీఆర్ నోరు మెదపలేదు. ఎన్డీఎస్ఏ సలహా, సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ గేట్లు తెరిచాం. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండ్రోజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం. ఎల్లంపల్లి నుంచి పంపింగ్ మొదలుపెట్టి మిడ్ మానేరుకు నీటిని తరలిస్తాం.

కేసీఆర్, కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి..

మేడిగడ్డ బ్యారేజీలో పూర్తి సామర్థ్యంతో పంపింగ్ చేయాలని భారాస చెబుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు కొట్టుకుపోతాయి. భద్రాచలం కూడా పూర్తిగా కొట్టుకుపోతుంది. మేడిగడ్డ కుంగినప్పుడు భారాస ప్రభుత్వమే నీళ్లను కిందకు వదిలింది. ఇప్పుడేమో మేడిగడ్డ నుంచి నీళ్లు పంపింగ్ చేయాలని కోరుతోంది. డీపీఆర్‌లోని అంశాలను గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. సెంట్రల్ డిజైన్ సంస్థ ప్రకారం నిర్మాణం జరగలేదు. ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. స్వతంత్ర భారత చరిత్రలో ఇంత ఘోర తప్పిదం ఎవరూ చేసి ఉండరు. ప్రజలకు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలి. ప్రాజెక్టుల పేరుతో భారాస నేతలు విహార యాత్ర చేస్తున్నారు" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

# దమ్ముంటే అసెంబ్లీకి రా.. జగన్‌కు చంద్రబాబు సవాల్

అమరావతి: 'దమ్ముంటే అసెంబ్లీకి రా.. ప్రతి విషయంపై అసెంబ్లీలో చర్చ పెడదాం' అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారు. రాజకీయ కక్షసాధింపు తనకు ఇష్టం ఉండదని అయితే హత్యలు చేసి తప్పించుకుంటామంటే ఊరుకోమని చట్ట ప్రకారం శిక్షించి తీరుతామని సీఎం హెచ్చరించారు. 2019-24 మధ్య రాష్ట్రంలో భారీగా జరిగిన ఆర్థిక నిర్వహణ లోపాలపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని సభ ముందు సీఎం చంద్రబాబు ఉంచారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం పెరగలేదు కానీ వైసీపీ నేతల ఆదాయం వందల వేల లక్షల రెట్లు పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే.. పాలన మారితే మళ్లీ పీకపై కత్తిపెడతానని పారిశ్రామిక వేత్తలను మాజీ సీఎం జగన్ బయపెడుతున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు.

రెడ్ బుక్ తెరవకముందే ఢిల్లీలో గగ్గోలు.. జగన్‌పై లోకేష్ ఎద్దేవా

ధైర్యం ఉంటే వారి పేర్లు ఇవ్వాలి

చివరకు అమర్‌రాజా హైదరాబాద్‌కు వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. లూలూ షాపింగ్ మాల్‌ను తాను ఎన్నో ఇబ్బందులు పడి తీసుకువస్తే గత పాలకులు వెళ్లిపోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో శ్వేతప్రతాలు పెడితే చర్చించడానికి ధైర్యం ఉంటే అసెంబ్లీకి రావాలని జగన్‌కు చంద్రబాబు సవాల్ విసిరారు. వినుకొండ ఘటనలో ఇద్దరు వైసీపీ నేతలేనని స్పష్టం చేశారు. ఈ



కేసులో మొత్తం 36మంది ఉన్నారని ఆరోపిస్తున్నారని ధైర్యం ఉంటే వారి పేర్లు ఇవ్వాలని అన్నారు. ఎవరైనా తప్పు చేస్తే తమ పార్టీ నేతలైనా శిక్షిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హత్యలు చేసిన వారిని వదిలి పెట్టం వడ్డీతో సహా చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

విశాఖ ఆస్తులను తాకట్టు పెట్టారు

"నేరస్తులను నేరస్తులుగానే చూస్తాం.. రాజకీయ ముసుగులో దాగనివ్వం. జగన్ మాట్లాడితే రూ.2 లక్షల 71 వేల కోట్లు బటన్ నొక్కానని అంటారు. మీరు రూ.9 లక్షల 74 వేల కోట్లు అప్పు ఏపీ కోసం తెచ్చానని చెప్పి ఏం చేశారో చెప్పాలి. మద్యపాన నిషేధమని ఎవ్వరు చెప్పారు నేను చెప్పానా మీరు చెప్పారు. మద్యంపై భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారు. విశాఖ రాజధాని అని చెప్పి అక్కడి ఆస్తులను కూడా తాకట్టు పెట్టారు. మదనపల్లిలో సబ్ కలెక్టర్ ఆఫీసులో 22 ఏ ఫైళ్లు తగలబెడితే అది అగ్ని ప్రమాదం అంటారా..? దాన్ని విచారణ చేయిస్తే తప్పా. మాజీ మంత్రి వివేకాది గుండెపోటు అంటే నమ్మాలా..? చివరకు మీరే చంపారు అంటే ఒప్పుకోవాలా..? తర్వాత ఆదినారాయణ రెడ్డి చంపేశారు అన్నారు. ముచ్చుమర్రిలో తప్పుచేసిన వారిని వదిలి పెట్టమని చూపించాం. రైతుల ఆదాయం తగ్గిపోయింది. దేశంలోనే ఎక్కువ అప్పు ఉన్న రైతులు రాష్ట్రంలో ఉన్నారు. త్వరగా ఆర్థిక వ్యవస్థను రివైవ్ చేస్తాం. ఎమ్మెల్యేలు ఒక రోడ్డు వేసుకోవాలంటే ఇవ్వలేని పరిస్థితి ఏపీలో ఉంది. నేను సీఎంగా ఉన్న నాలుగు టర్మ్‌లలో ఇలాంటి పరిస్థితి లేదు.. వైసీపీ పాలనలో వచ్చింది" అని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అసెంబ్లీ వేదికగా వలంటీర్ వ్యవస్థపై మంత్రి డోలా కీలక ప్రకటన

అమరావతి : వైసీపీ హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన వలంటీర్ వ్యవస్థపై కూటమి ప్రభుత్వంలో కొనసాగుతుందా..? లేదా..? అనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా మిగిలిపోయింది. ఓ వైపు ఈ వ్యవస్థ ఉంటుందో.. లేదో అని వలంటీర్లు ఆందోళన చెందుతుంటే, మరోవైపు ఈ వ్యవస్థను కొనసాగించి తీరాలనే డిమాండ్ ప్రజా సంఘాలు, ప్రజలు, ఆఖరికి వైసీపీ నుంచి కూడా గట్టిగానే పట్టుబడుతోంది. ఈ పరిస్థితుల్లో ఇలా నెలకొన్న ఎన్నో ప్రశ్నలకు, ఇన్నాళ్లు నెలకొన్న సందిగ్ధతకు కూటమి ప్రభుత్వం తెరదించింది. అసెంబ్లీ వేదికగా వలంటీర్ వ్యవస్థపై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి స్పందిస్తూ ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో శాసన మండలిలో మాట్లాడిన మంత్రి డోలా.. ఏపీలో వలంటీర్ వ్యవస్థ కొనసాగుతుందని తేల్చి చెప్పేశారు. అలాగే.. గౌరవ వేతనంపై కూడా ప్రతిపాదనలు వస్తున్నాయన్న విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే పూర్తి స్థాయిలో విధివిధానాల రూపకల్పన చేస్తామని డోలా ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. వాస్తవానికి వలంటీర్ వ్యవస్థ



గురించి ప్రస్తావన వచ్చిన ప్రతిసారీ సోషల్ మీడియా వేదికగా, మీడియా ముందుకు వచ్చి మంత్రి సమాధానం ఇస్తూనే వస్తున్నారు. అయినప్పటికీ ఇవాళ శాసనమండలిలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ డోలా ఫుల్ క్లారిటీ ఇచ్చారు. దీంతో 2 లక్షల మంది వలంటీర్లలో నెలకొన్న ఆందోళనకు ఫుల్ స్టాప్ పడినట్లయ్యింది. మంత్రి మాటలు చూస్తుంటే.. త్వరలోని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వలంటీర్లకు శుభవార్త వస్తుందని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. సో.. వలంటీర్లు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకోవచ్చన్న మాట.

తొలగించే ప్రసక్తే లేదు..!

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వలంటీర్ వ్యవస్థపై ఒకరిద్దరు నేతలు ఏదేదో మాట్లాడేసే సరికి.. అసలు ఏం జరుగుతోంది..? ఈ వ్యవస్థ ఉంటుందా..? లేదా..? పూర్తిగా తొలగించేస్తారా..? అని రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరిగిన పరిస్థితి. ఎన్నికల ముందు ఎన్డీఏ కూటమి మాత్రం.. ఎట్టి పరిస్థితుల్లోనూ వలంటీర్ వ్యవస్థను తొలగించే ప్రసక్తే లేదని చెప్పిన విషయాన్ని వలంటీర్లు, సామాన్య ప్రజలు సైతం పదే పదే గుర్తు చేశారు. అంతేకాదు.. ఉగాది పర్వదినాన స్వయంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వలంటీర్లకు గౌరవ వేతనంగా 10 వేల రూపాయిలు ఇస్తామన్న విషయాన్ని కూడా గుర్తు చేస్తున్న పరిస్థితి. ఈ మొత్తం వ్యవహారంపై సంబంధిత మంత్రి స్పందిస్తూ ఇప్పటి వరకూ ఈ వ్యవస్థపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. కేబినెట్‌లో చర్చించి ఓ నిర్ణయానికి వస్తామని అప్పట్లో మంత్రి డోలా చెప్పారు కూడా. ఇప్పుడిక అసెంబ్లీ వేదికగానే మంత్రి క్లారిటీ ఇవ్వడంతో వలంటీర్లు ఊపిరిపీల్చుకున్నట్లు అయ్యింది.

# రుణమాఫీ దేవుడెరుగు..
# వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పంటల రుణమాఫీపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రుణమాఫీ దేవుడెరుగు.. వడ్డీ చెల్లించేందుకు రైతులు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామన్న మాట తప్పి, 7 నెలల తర్వాత ఆ ప్రక్రియను ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త మస్యలు ఎదురవుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. ముందుగా ఏడు నెలల వడ్డీ చెల్లించాకే, రుణ మాఫీ చేస్తామని బ్యాంకర్లు వేదిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ దేవుడెరుగు, వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని బాధపడుతున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణం స్పందించి, డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తామే భరిస్తామనీ, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలానికి చెందిన ఒక రైతు క్రాప్ లోన్‌ను రూ.9000 మిత్తి కట్టించుకున్నాకే క్లోజ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాకు రైతులు పంపిన విజ్ఞప్తులను మీ పరిశీలనకు పంపుతున్నాను. పరిష్కరించాలని కోరుతున్నానని ప్రభుత్వానికి హరీశ్‌రావు విన్నవించారు.

# కాళేశ్వరం బీఆర్ఎస్‌కు పిక్నిక్ స్పాట్‌లా మారింది: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: కమీషన్ల కక్కుర్తి, నాసిరకం నిర్మాణం వల్లే మేడిగడ్డ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తోందని.. కాళేశ్వరంపై తెలంగాణ సమాజం నిజాలు తెలుసుకోవాలన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ జలసౌధలో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బీఆర్ఎస్ గ్లోబల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. "మొదలుపెట్టినప్పుడు కేసీఆర్ సీఎం.. కుంగిపోయినప్పుడూ ఆయనే సీఎం.. మేడిగడ్డ బ్యారేజ్‌కు ప్రమాదం జరిగితే.. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతుంది. కమీషన్ల కుక్కుర్తి తప్ప ఇది మరొకటి కాదు. పాలమూరు-రంగారెడ్డిపై 31 వేల కోట్లు ఖర్చుపెట్టి.. ఒక్క ఎకరానికి నీరు అందించలేదు. కేసీఆర్ అండ్ కంపెనీ కక్కుర్తి వల్లే ఈ దుస్థితి" అంటూ ఉత్తమ్ ఎండగట్టారు. "బీఆర్ఎస్ నేతలు అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారు. ఇరిగేషన్ వ్యవస్థను కేసీఆర్ టీమ్ శాశ్వతంగా దెబ్బకొట్టారు. ప్రాజెక్టు నాసిరకం అని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ తేల్చి చెప్పింది. గత ప్రభుత్వం తప్పిదాల వల్లే మేడిగడ్డ కుంగిపోయిందని కమిటీ స్పష్టం చేసింది. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు కట్టొద్దని కమిటీ చెప్పింది. కాళేశ్వరం బీఆర్ఎస్ నేతలకు పిక్నిక్ స్పాట్‌లా మారింది." అని మంత్రి ఉత్తమ్ ఎద్దేవా చేశారు. "35 వేల ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రిడిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి బీఆర్ఎస్ 94వేల కోట్లు ఖర్చు చేసింది. 90 వేలకు పైగా ఖర్చు చేసినా కాళేశ్వరం పూర్తి కాలేదు.. పూర్తి కావాలంటే 1లక్ష 40 వేల కోట్లకు ఖర్చు అవుతుంది. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు మైంటనేన్స్ కోసం ప్రతి ఏటా 15వేల కోట్లు ఖర్చు అవుతుంది. ప్రాజెక్టు పూర్తి అయితే అన్ని ఖర్చులు కలిపి ప్రతీ ఏటా 25 వేల కోట్లు అవుతుంది. కేసీఆర్ ప్రభుత్వం ఇరిగేషన్ సెక్టార్‌ను సర్వనాశనం చేసింది." అని ఉత్తమ్ మండిపడ్డారు. కాళేశ్వరం సర్వనాశనం చేసి మళ్లీ ఇప్పుడు బీఆర్ఎస్ దొంగ నాటకాలు ఆడుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు ముందుకు వెళ్తాం. బ్యారేజీలో నీళు వదలాలి చెప్పింది కాబట్టే మేము గేట్లు ఎత్తి పెట్టాం. మేడిగడ్డ వద్ద నీళ్ల స్టోరేజ్ చేస్తే గోదావరి పరివాక ప్రాంతాలు మునుగుతాయి. కేటీఆర్ కంటే ఎన్‌డీఎస్‌ఏకు తెలివి ఎక్కువ ఉంది అనుకుంటున్నాం. మీరే నాశనం చేసి.. మళ్ళీ మీరే పంప్‌లను ఆన్ చేస్తా అనడం విడ్డూరం. ఎల్లంపల్లి వద్ద రెండు మూడు రోజుల్లో పంపింగ్ మొదలు పెడతాం. అన్నారం 11 మీటర్ల వద్ద పంపింగ్ స్టార్ట్ చేద్దాం అనుకున్నాం. అన్నారం బ్యారేజి వద్ద 5 మీటర్లకే బుంగలు పడింది." అని ఉత్తమ్ చెప్పారు.

# భారీ లాభాల్లో సూచీలు..
# మదుపర్ల సంపద 7 లక్షల కోట్లు జంప్




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బడ్జెట్ షాక్ నుంచి తేరుకున్నాయి. ఐదు రోజుల వరుస నష్టాల అనంతరం దలాల్ స్ట్రీట్‌లో మళ్లీ కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. ఐటీ స్టాక్స్ సూచీలను ముందుకు నడిపించాయి. ముఖ్యంగా కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల వ్యూహం, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి స్టాక్స్ రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 24,800 ఎగువన ముగిసింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6.92 లక్షల కోట్లు పెరిగి రూ.456.74 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80,158.50 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,039.80) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కొనుగోళ్ల ఉత్సాహంతో ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,427.18 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1292.92 పాయింట్ల లాభంతో 81,332 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 428.85 పాయింట్ల లాభంతో 24,834.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.64గా ఉంది. సెన్సెక్స్‌లో నెస్లే ఇండియా మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 81.95 డాలర్లు, ఔన్సు బంగారం ధర 2,372 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా ఆర్థికవ్యవస్థ రెండో త్రైమాసికంలో అంచనాలను మించి రాణించడం ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్ల ఉత్సాహానికి కారణమైంది. సాధారణంగా ఐటీ కంపెనీలకు మెజారిటీ ఆదాయం అమెరికా నుంచే వస్తుండటం ఇందుకు నేపథ్యం. కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు మరో కారణమని అనలిస్టులు చెబుతున్నమాట. ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్ షేర్లు కలిపి సెన్సెక్స్ 500 పాయింట్ల మేర పరుగులు తీయడానికి కారణమయ్యాయి.

## 'మేం ఉండగా ఆమె పిల్లలు లేనివారు ఎలా అవుతారు?':

వాషింగ్టన్: పిల్లలు లేనివారంటూ అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ను ఉద్దేశించి అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి జేడీ వాన్స్ గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. దాంతో హారిస్‌కు అన్నివర్గాల నుంచి మద్దతు దక్కుతోంది. దీనిపై తన సవతి కుమార్తె ఎల్లా ఎంహాఫ్‌స్పందించిన తీరు ఆకట్టుకుంటోంది. 2021లో జేడీ వాన్స్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "పిల్లలు లేని స్త్రీల దైనందిన జీవితం దయనీయంగా ఉంది. వారు దేశాన్ని కూడా అలాగే దయనీయంగా మార్చాలని అనుకుంటారు. ఇది వాస్తవం. కమలా హారిస్‌నే చూడండి. డెమోక్రాట్ల భవిష్యత్తును పిల్లలు లేని వ్యక్తులు నియంత్రిస్తున్నారు. దేశానికి సంబంధించి ప్రత్యక్ష వాటా లేని ఇలాంటి వ్యక్తుల చేతిలో అధికారాన్ని పెట్టడంలో అర్థం లేదు" అని వాన్స్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కమలాహారిస్ భర్త పేరు డగ్లస్ ఎంహాఫ్. డగ్లస్, కెర్‌స్టిన్‌కు జన్మించిన పిల్లలే కోలె, ఎల్లా. వారికి కమలతో అనుబంధం ఉంది. దానిని ఉద్దేశించి ఎల్లా స్పందించారు. "కోలె, నేను ఉండగా మీరు పిల్లలు లేనివారు ఎలా అవుతారు..? నా ముగ్గురు పేరెంట్స్‌ను నేను ప్రేమిస్తున్నాను" అని ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చారు. ఎల్లా తల్లి కెర్‌స్టిన్ కూడా వాన్స్ వ్యాఖ్యలను ఖండించిన సంగతి తెలిసిందే. "గత పదేళ్లుగా నా పిల్లలు టీనేజ్ వయసులో ఉన్నప్పటినుంచి మాతో పాటు కమల కూడా వారి బాధ్యతలు చూస్తున్నారు. వారిని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటున్నారు. ఈ కుటుంబంలో ఆమె కూడా ఉన్నందుకు సంతోషంగా ఉంది" అని వాన్స్‌కు కౌంటర్ ఇచ్చారు. ఉంటే.. కమలాహారిస్‌పై ఎట్టిపరిస్థితుల్లోనూ నోరు జారొద్దని తమ సభ్యులకు రిపబ్లికన్ పార్టీ సూచించింది. ఆమెపై జాత్యహంకార, లింగ వివక్ష వ్యాఖ్యలు చేస్తే చిక్కుల్లో పడతామని తెలిపింది. అధ్యక్షుడు బైడెన్ పాలసీల్లో ఆమె వైఫల్యాలను మాత్రమే ప్రశ్నించాలని సూచించింది. వివాదాస్పద అంశాల జోలికి వెళ్లొద్దని హితవు పలికింది.

# ప్రధాని అధ్యక్షతన 'నీతి ఆయోగ్' సమావేశం..




న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 'నీతి ఆయోగ్' 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం శనివారంనాడు జరుగనుంది. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఈ సమావేశం జరుగుతుందని శుక్రవారంనాడు ఒక అధికార ప్రకటన వెలువడింది. "వికసిత్ భారత్‌ఏ2047" అనే థీమ్‌తో, అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను రూపొందించడంపై ఈ సమావేశం దృష్టి సారించనుంది. వికసిత్ భారత్ ఏ2047 విజన్ డాక్యుమెంట్ కోసం అప్రోచ్ పేపర్‌పై సమావేశం చర్చిస్తుందని ఆ ప్రకటన తెలిపింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య పరస్పర సహకారాన్ని వేగవంతం చేయడం, గ్రామీణ-పట్టణ జనాభా జీవన ప్రమాణాలను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించనున్నారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ జీడీపీతో భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవాలనే లక్ష్యాన్ని భారతదేశం నిర్దేశించుకుంది. 2047 నాటికి ఈ లక్ష్యం సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొలాబొరేటివ్ అప్రోచ్ ఉండేలా నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం చర్చించి, ఈ విజన్ సాకారానికి రోడ్ మ్యాప్‌ను రూపొందించనుంది. 2023 డిసెంబర్ 27-29 మధ్య జరిగిన 3వ చీఫ్ సెక్రటరీల జాతీయ సదస్సులో చేసిన సిఫారసులపై కూడా నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించనున్నారు. నాటి సదస్సులో చర్చకు వచ్చిన సైబర్ సెక్యూరిటీ, ఆస్పిరేషనల్ డిస్ట్రిక్స్ అండ్ బ్లాంక్స్ ప్రోగ్రామ్, రోల్ ఆఫ్ స్టేట్, ఎఐ ఇన్ గవర్నెన్స్ అంశాలపై కూడా స్పెషల్ సెషన్స్ నిర్వహించనున్నారు.

# కాంగ్రెస్ ఎందుకు రాలేదు..



అమరావతి, జులై 27: రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రం పురోగతిలో వెళ్తుందా? వెనక్కి వెళ్తుందా? అని ప్రశ్నించారు. దీనిని ప్రజలంతా ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు పూర్తయి 50 రోజులు అయ్యిందని.. కొత్త ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి హత్యలు, దాడులు జరుగుతున్నాయన్నారు. ఇంత జరుగుతున్నా.. పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం అణచివేత ధోరణితో వ్యవహరిస్తోందన్నారు.

బడ్జెట్ ప్రవేశపెట్టలేని స్థితిలో ప్రభుత్వం..

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కావొస్తున్నా.. రెగ్యూలర్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేకపోతున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రెగ్యులర్ బడ్జెట్‌లో చూపాలని జగన్ డిమాండ్ చేశారు. రెగ్యులర్ బడ్జెట్‌లో కేటాయింపులు చూపక పోతే ప్రజలు రోడ్లపైకి వస్తారని, అందుకే చంద్రబాబు బడ్జెట్ కూడా పెట్టలేక పోతున్నారని అన్నారు. ప్రజలెవరూ రోడ్లపైకి రాకూడదనే ఉద్దేశ్యంతోనే.. ఏకంగా హత్యలు, దాడులతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. చంద్రబాబు ఎప్పటిలాగే.. వంచన, గోబెల్స్ ప్రచారాన్ని ఫాలో అవుతున్నారని జగన్ విమర్శించారు. సొంత మామ ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచినప్పుడు ఇదే రీతిలో ప్రచారం చేశారన్నారు. బీజేపీతో వెళ్లాలి అనుకున్నప్పుడు, వద్దనుకున్నప్పుడు కూడా ఇదే విధంగా ప్రచారం చేశారని ఆరోపించారు. రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసం అయింది అని చెప్పుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. గవర్నర్ ప్రసంగంలో కూడా అబద్ధాలే చెప్పారని విమర్శించారు. రాష్ట్రంలో రూ. 14 లక్షల కోట్లు అప్పు ఉన్నట్లు ప్రచారం చేశారని.. ఆ అప్పును చూపించడానికి పడరాని పాట్లు పడుతున్నారని చంద్రబాబుపై జగన్ విమర్శల వర్షం కురిపించారు. చివరకు గవర్నర్ ప్రసంగంలో పది లక్షల కోట్లు అప్పు ఉన్నట్లు ప్రకటించారన్నారు. చంద్రబాబు గవర్నర్‌తోనూ అబద్ధాలు చెప్పించారని విమర్శించారు. రాష్ట్రం అప్పులు వాస్తవంగా గత జూన్ వరకు మొత్తం రూ. 7.8 లక్షల కోట్లు ఉందని జగన్ క్లారిటీ ఇచ్చారు. 14 లక్షల కోట్లు అని సీఎం చంద్రబాబు, 10 లక్షల కోట్లు అని గవర్నర్ చెప్పడం దేనికి సంకేతం అని ప్రశ్నించారాయన. అప్పులు చేయడానికి ఎఫ్‌ఆర్‌ఎంబీ అవకాశం ఇచ్చిన దానికన్నా తక్కువ అప్పులు చేశామన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను తప్పించుకోవడానికి పద్ధతి ప్రకారం ఇలా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తల్లికి వందనం అని పేరు పెట్టి.. తల్లులందరికీ శఠగోపం పెడుతున్నారని మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. జగన్ వుండి వుంటే ఈపాటికి రైతు భరోసా డబ్బు వచ్చేదని ప్రజలు భావిస్తున్నారన్నారు. రైతులు ఇరవై వేలు ఎపుడు ఇస్తారా? అని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.

జగన్ కామెంట్స్ యధావిధిగా..

'జగనే వుండి వుంటే ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులు వచ్చేవి అని విద్యార్థులు, తల్లులు అనుకుంటున్నారు. జగనే వుండి వుంటే వసతి దీవెన క్రమం తప్పకుండా వచ్చేవి అని విద్యార్థులు అనుకుంటున్నారు. వసతి, విద్యా దీవెన కింద రూ. 18,000 కోట్లు ఇచ్చాం. జగనే వుండి వుంటే పొదుపు సంఘాలకు డబ్బులు వచ్చేవి అనుకుంటున్నారు. రాష్ట్రంలో 1.80 కోట్ల మందికి రూ. 1,500 ఎపుడు ఇస్తారు? అని అడుగుతున్నారు. నా 3,000 నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తావని నిరుద్యోగులు అడుగుతున్నారు. మత్స్యకార భరోసా ఇవ్వడం లేదు. ఇవన్నీ ప్రజలు అడగడడానికి, రోడ్ ఎక్కడానికి ప్రజలు సిద్ధం అవుతారనే భయంతోనే వైట్ పేపర్లు అని డ్రామా స్టార్ట్ చేశారు.' అని జగన్ విమర్శించారు. 'కాఫర్ డ్యామ్ పూర్తి చేయకుండానే మెయిన్ డ్యామ్ పనులను చంద్రబాబు మొదలు పెట్టారు. పోలవరం నిర్మాణం బాధ్యతలు తీసుకోవడం చంద్రబాబు చేసిన తప్పు. మీరు చేసిన తప్పులు కప్పి పుచ్చుకోవడానికి వేరే వారిపై నిందలు. ఇసుక విషయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో టెండర్లకి వెళ్ళాము. అత్యంత ట్రాన్స్‌పరెంట్‌గా టెండర్లు నిర్వహించాము. దీని వల్ల ప్రతి ఏటా రాష్ట్రానికి రూ. 765 కోట్లు ఆదాయం వచ్చింది. ఐదేళ్లలో రూ. 3,825 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ డబ్బంతా చంద్రబాబు హయాంలో ఎక్కడకి వెళ్ళాయి? ఉచిత ఇసుక అంటున్న చంద్రబాబు.. వైఎస్ఆర్‌సీపీ హయంలో కంటే ఎక్కువ రేటుకు ఇసుక అమ్ముతున్నారు. చంద్రబాబు, లోకేష్ ఎన్నికల ముందు ఇసుక కొండలు, గుట్టలు అంటూ ఫోటోలు దిగారు. ఇప్పుడు ఆ ఇసుక కొండలు, గుట్టలు ఏమయ్యాయి. ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు ఇసుక అమ్మారు. వారిపై చర్యలు తీసుకుంటారా? వైఎస్ఆర్‌సీపీ హయాంలోనే ఇసుక తక్కువ ధరలు వున్నాయని ప్రజలు అంటున్నారు. కళ్ళ ఎదుట దోపిడీ కనపడుతుంది. ఘనులు లీజుల గురించి మాట్లాడారు. చంద్రబాబు హయాంలో మెజర్, మైనర్ శాఖకు ఆదాయం రూ. 2,200 కోట్లు వచ్చింది. 2024 నాటికి ఆ ఆదాయం రూ. 4,000 కోట్లకు చేరింది. చంద్రబాబు హయాంలో ఏపీఎండీసీ ఆదాయం రూ. 400 కోట్లు. ఇప్పుడు రూ. 3000 కోట్లు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై దుష్ప్రచారం చేశారు. ల్యాండ్ తైటిలింగ్ యాక్టుని చివరకు రద్దు చేశారు. ఈ యాక్ట్ రద్దు చేయడంపై కేంద్రం రివర్స్ అయింది. ఇవన్నీ చేయకుండా చంద్రబాబు ఎందుకు అడ్డుకున్నారో ప్రజలు ఆలోచించాలి. ల్యాండ్ డిస్ప్యూట్ అలా కొనసాగించి చంద్రబాబు మనుషులతో తక్కువ ధరకు కొనిపించేందుకే ఇవన్నీ చేస్తున్నారు.' అని జగన్ ఆరోపించారు.

చంద్రబాబు హయాంలో వచ్చిన బ్రాండ్లే..

'లిక్కర్ అంశంపైనా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. బాగా తాగి పడి పోయిన వారు కూడా చంద్రబాబు లాగా అబద్ధాలు చెప్పరు. చంద్రబాబు హయాంలోనే మద్యం ఏరులై పారింది. చంద్రబాబు హయాంలో తీసుకువచ్చిన బ్రాండ్లే రాష్ట్రంలో వున్నాయి. రాష్ట్రంలో పవర్ సెక్టార్‌లో రిఫార్మ్ తీసుకువచ్చాము. పవర్ రిఫార్మ్‌లో ఎవరైనా గోల్డ్ మెడల్ ఇవాలి అంటే రాష్ట్రానికి ఇవ్వాలి. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీని గుర్తించరు. ప్రతిపక్ష నేతను కూడా గుర్తించరు.' అని టీడీపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విమర్శలు గుప్పించారు జగన్.

షర్మిలపై పరోక్ష కామెంట్స్..

తాము ఢిల్లీలో చేసిన ధర్నాకు అన్ని పార్టీలకు ఆహ్వానం పంపామని వైఎస్ జగన్ తెలిపారు. ఈ నిరసనకు కాంగ్రెస్ పార్టీ ఎందుకు రాలేదో ఆ పార్టీని అడగాలన్నారు. పరోక్షంగా షర్మిలపై ఈ కామెంట్స్ చేశారని పొలిటికల్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ద్వారా కాంగ్రెస్‌తో చంద్రబాబు సంబంధాలు కొనసాగిస్తున్నారని జగన్ ఆరోపించారు.

# రెడ్ బుక్ తెరవకముందే ఢిల్లీలో గగ్గోలు..



అమరావతి, జూలై 26: ఏపీ అసెంబ్లీ సమావేశాలు నేటితో ముగియనున్నాయి. ఈ క్రమంలో అసెంబ్లీ చివరి రోజు కావటంతో విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్‌కు వినతులు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం నాడు లోకేష్‌ను పలువురు నామినేటెడ్ పదవుల ఆశావహులు కలిశారు. ఈ సందర్భంగా తమ తమ బయోడేటాలు మంత్రికి ఆశావాహులు అందజేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి సేవల్ని గుర్తుపెట్టుకుని అందరికీ న్యాయం చేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. తన దగ్గర రెడ్ బుక్ ఉందని తానే దాదాపు 90 బహిరంగ సభల్లో చెప్పానన్నారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో చేర్చి చట్ట ప్రకారం శిక్షిస్తామని చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు.

పత్తాలాట మాకు రాదు.. ఆ రెండు పార్టీలకే వస్తాయన్న జగ్గారెడ్డి


ఇంకా రెడ్ బుక్ తెరవక ముందే జగన్ ఢిల్లీ దాకా వెళ్లి గగ్గోలు పెడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. పీవీ నరసింహారావుకు భారతరత్నపై స్పందించమని జాతీయ మీడియా కోరితే విజయసాయి పేరు చెప్పి వెళ్ళిపోయారన్నారు. రెడ్‌బుక్‌కు మాత్రం జాతీయ మీడియా వెంటపడి బతిమాలి, పిలిపించి మరీ ప్రచారం కల్పించారంటూ ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ రెండు మీడియా సమావేశాలు పెడితే... 11 సీట్లు వచ్చాక నెల రోజుల వ్యవధిలో ఐదు మీడియా సమావేశాలు పెట్టారని చెప్పుకొచ్చారు. జగన్ చెప్పే అసత్యాలేవో అసెంబ్లీకి వచ్చి చెప్తే వాస్తవాలు తాము వివరిస్తాం కదా అని అన్నారు. జగన్ అసెంబ్లీకి వస్తే గౌరవంగా చూసుకుని వాస్తవాలు అర్థమయ్యేలా వివరిస్తామని తెలిపారు. వైసీపీ నేతల్లా కూటమి నేతలెవ్వరూ బూతులు తిట్టరని.. జగన్ కుటుంబ సభ్యుల్ని అగౌరవపరచరని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

నిరుద్యోగులకు రేవంత్ గుడ్ న్యూస్.. మరో 30 వేల పోస్టుల భర్తీ

**ఢిల్లీ ధర్నాలో ఇలా...**

కాగా.. "ఏపీలో హింసాకాండ" అంటూ ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ధర్నా నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పాలన విధించాలంటూ పార్టీ నేతలతో కలిసి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఏపీ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. ఆంధ్ర ప్రదేశ్‌లో హింసాకాండ చెలరేగి పోతోందని.. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతీకార చర్యలను ప్రోత్సహిం చలేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు దాడులు, దౌర్జన్యాలతో భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఏపీలో లోకేశ్ రెడ్ బుక్ పాలన సాగుతోందంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ దుయ్యబట్టారు. ఢిల్లీలో చేపట్టిన ధర్నాలో జగన్ పదేపదే లోకేష్ రెడ్ బుక్ అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. అయితే వైసీపీ అధినేత వ్యాఖ్యలపై టీడీపీ నేతలు కూడా గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. జగన్‌కు రెడ్ బుక్ అంటే భయంపట్టుకుందని... ఢిల్లీ వెళ్ళి అక్కడ కూడా రెడ్ బుక్ అని మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు.

# 'కాంగ్రెస్ కోసం పని చేశాం..
# మేమెందుకు పదవులు అడగొద్దు'



హైదరాబాద్, జూలై 26: నామినేటెడ్ పదవుల్లో మహిళ రిజర్వేషన్‌పై ఢిల్లీలో ధర్నా చేయాలని నిర్ణయించినట్లు మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు తెలిపారు. శుక్రవారం నాడు గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంభ ఆదేశాలతో ఈ నెల 29న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ గురించి ధర్నా చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారన్నారు. నామినేటెడ్ పోస్టులలో మహిళ కాంగ్రెస్ నుంచి ఎవ్వరికీ అవకాశం ఇవ్వలేదని అన్నారు.

అసెంబ్లీ వేదికగా వలంటీర్ వ్యవస్థపై మంత్రి డోలా కీలక ప్రకటన

ఈసారి సీఎం రేవంత్ రెడ్డి తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ అపాయింట్మెంట్ అడిగామన్నారు. అపాయింట్మెంట్ ఇవ్వగానే మహిళల హక్కుల కోసం వాదన వినిపిస్తామన్నారు. బీజేపీ ప్రభుత్వం మహిళ హక్కులను కాలరా దని మండిపడ్డారు. పెరిగిపోతున్న ధరలు,చాలీచాలని జీతాలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇండియా కూటమి గెలిస్తే మహిళలకు పెద్ద పీట వేసే వారన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ఆరాచకాలు పెరిగిపోతున్నాయన్నారు.

నిరుద్యోగులకు రేవంత్ గుడ్ న్యూస్.. మరో 30 వేల పోస్టుల భర్తీ

ఎనిమిదేండ్ల అమ్మాయి నుంచి 60 ఏండ్ల మహిళ వరకు రక్షణ లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఆర్థిక భరోసా లేదని విమర్శించారు. నామినేటెడ్ పదవుల్లో మహిళ కాంగ్రెస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పెద్దలను కలిసి పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు. తమకు పదవులు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. "పార్టీ కోసం పని చేశాం.. మేమెందుకు పదవులు అడగొద్దు" అని కాంగ్రెస్ నేత సునీతారావు ప్రశ్నించారు.

# మరో 30 వేల పోస్టుల భర్తీ



హైదరాబాద్: తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ లో భర్తీ అయిన 483 మంది ఫైర్‌మెన్ అభ్యర్థులకు ఇవాళ శిక్షణ పూర్తి అయిన విషయం తెలిసిందే. తెలంగాణ విపత్తు నిర్వహణ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వీరంతా నాలుగు నెలలుగా తీసుకుంటున్న శిక్షణ నేటితో పూర్తయింది. ఈ క్రమంలోనే ఇవాళ ఫైర్ మెన్ అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెల నిండా సంతోషిస్తున్నారన్నారు. ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశామన్నారు. సమాజాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చిన మీ అందరినీ అభినందిస్తున్నానని రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళుతోందన్నారు. అందులో భాగంగానే విద్య వ్యవసాయా నికి బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విద్య, వైద్యానికి బడ్జెట్ లో ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కు మొదటి తారీఖు జీతం అందించి ఉద్యోగులకు ప్రభుత్వం పై విశ్వాసం కల్పించామని రేవంత్ తెలిపారు. 90 రోజుల్లో మరో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60 వేలకు పైగా ఉద్యోగాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఒక సూచన చేశారు. వారికి ఏవైనా సమస్యలు ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలకు విన్నవించాలని రేవంత్ తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు మీ రేవంతన్నగా మీకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com